ప్రథమముద్రణము.
ఫిబ్రవరి - 1958

★

ప్రతులకు:—
మేనేజరు,
శ్రీనివాస్ పబ్లిషింగ్ హౌస్
రాజమండ్రి.

★

శ్రీనివాసముద్రణాలయము ... రాజమహేంద్రవరమ్ము.

శ్రీః

తొలిపలుకు

—: సాలూరు వేదసమాజములో నావిద్యార్థిదశ. :—

కావ్యకంఠ వాసిష్ఠగణపతిశాస్త్రిగారును, నేనున్నూ, వేగవతీనదీతీరమున చంద్రగ్రహణసమయమునకు వేచియుంటిమి. నేడు మనదేశములో లుప్తప్రాయమైన సంస్కృతభాషలో ప్రాచీనశైలికి సన్నిహితముగా కృతులను రచింపవలయుననే సంకల్పము జనించినది. గణపతిశాస్త్రుల్లుగారు పలుక్షేత్రములయందు తపస్సునుజేసి సిద్ధసంకల్పులై పెక్కుగ్రంథములను రచించి యపరకాళిదాసునా వాసికెక్కి కీర్తిశేషులయిరి. నేనన్ననో సంసారభారము దారిద్ర్యములచే కుంగి కృశించి వృత్తులకై ప్రాకులాడుచుంటిని. అయినను పూర్వసంకల్పమును వీడజాలక యవకాశానుసారము ప్రాచీనకావ్యములను పఠించుచు భాషామర్మముల నరయుచుంటిని. ఇంతలో కళింగదేశవాస్తవ్యమగు వైశ్యసంతతిలో కొలదిశతాబ్దములనుండి లోపించిన యుపనయనాదిసంస్కారముల నుద్ధరింపవలయునని నరసన్నపేట వాస్తవ్యులగు శ్రీ॥ పొట్నూరు స్వామిబాబుగారు నన్నుకోరిరి. లోతు ఎఱుంగక ప్రవేశించి ప్రతిపక్షులధాటి కగ్గలమైతిని. మహామహోపాధ్యాయ, కళాప్రపూర్ణ శ్రీ॥ తాతా సుబ్బారాయశాస్త్రుల్లువారి శుశ్రూషను ధర్మశాస్త్రరహస్యముల నెఱింగి "పౌరాణికప్రయోగపద్ధతి" యనుగ్రంథమును రచించి దానిప్రకారము ప్రామాణికపండితుల యనుమతితో శ్రీ స్వామిబాబుగారి గృహమునందు నుపనయనసంస్కారమును తొలుతొల్త నారంభించితిని. నానాటికి బహుళవ్యాప్తిని గాంచినది. ఈ సంస్కారోద్యమవ్యాప్తికై పది సంవత్సరముల కాలము పట్టినది.

ఇంతలో శ్రీ హరవిలాస శారదాగారు వివాహవయోనిర్ణయశాసనమును ఢిల్లీసభలో ప్రవేశపెట్టిరి. దానిచే దేశమంతటను దుమారు గొప్పగా చెలరేగినది. రజోనన్తరవివాహము శాస్త్రసమ్మతమని పెక్కుసభలలో నుపన్యసించి వ్యాసములను ప్రకటించితిని. ప్రభుత్వముచే నియమింపబడిన శాగజైజా కమిటీవారికి వారియాదేశానుసారము సంస్కృతములోను, ఆంగ్లములోను నా వాదసారాంశములను నివేదించితిని. కలకత్తా మున్నగు తావులలో సంస్కృతభాషలో నుపన్యసించి ప్రతిపక్షులయిన మహాపండితులను నాపక్షమునకు తెచ్చుకొంటిని. పిమ్మట ప్రభుత్వముచే నాహూతుడనై సిమ్లాలోని శాసనసభకేగి యచటి మహాపండితులతో జర్చించి సభ్యులకు నచ్చచెప్పిన్నీ శాసనజయసిద్ధికై పాటుపడితిని. పిదప వైదికమతమును విడచి పరమతములలో ప్రవేశించినవారిని శాస్త్రసమ్మత ప్రాయశ్చిత్తములను జేయించి తిరిగి స్వమతములో జేర్చుట, అక్షతకన్యాపునర్వివాహము, అస్పృశ్యతానివారణ. మున్నగు సాంఘికసంస్కారములకై శక్తివంచన లేకుండ పాటుపడితిని. ఈమధ్యకాలములో రావ్‌సాహేబ్ కళాప్రపూర్ణ శ్రీ గిడుగు వెంకటరామమూర్తి పంతులుగారి వ్యావహారిక తెలుగుభాషావాదములో భాగస్వామినై వారితో భాషాగ్రంథములను విమర్శనపూర్వకముగా చదివి పెక్కువ్యాసములను ప్రకటించితిని. "మాతృభాషాప్రీతి సందేశము" అను నొక చిన్నపొత్తమును రచించి ప్రకటించితిని. ఇట్లు సంఘభాషాసంస్కారములకై యధికకాలము వినియుక్తమైనను సంస్కృత కవితాపరిశ్రమను విడువలేదు.

తొలుతొల్త "భారతమాతృపూజ" యను చిన్నకృతిని రచించి గాంధీమహాత్మునకు స్వయముగా సమర్పించి వారి యభినందనములను బడసితిని. కారాగారశిక్షకు కుటుంబపరిస్థితి యడ్డురా ముద్రించి ప్రచురింపనయితిని. పిదప కోదండరామమాహాత్మ్యము, గురుదక్షిణ, శ్రీ కాశీనాథ నాగేశ్వరరాయ జీవితచరిత్ర, కపాలీశ్వర విభూతి, మున్నగు గ్రంథములను

సంస్కృతములో రచించితిని. ఉదారాశయుల సహాయముతో వానిని ప్రచురించితిని. తెనుగు పద్యరచనలనుగూడ ప్రచురించితిని. అముద్రితగ్రంథములు కొన్ని మిగిలియున్నవి. నారచించిన విభూతులను పరికించి ఘూర్జరవాస్తవ్యులును మహాపండిత ప్రకాండులునగు శ్రీ రేవా శంకరత్రివేదిమహాశయులు తమ యాశయ మొసంగిరి. వారికినాకృతజ్ఞతా నమోవాకములు.

భారతప్రధానామాత్య శ్రీ పండిత జవహరలాల్ నెహ్రూ షష్టిపూర్తిమహోత్సవాభినన్దనగ్రంథములో సంస్కృతకవితాభినందనమునకు ఒక పేజీమాత్రమే ప్రత్యేకించబడినది. అగ్రనాయకులవాడియైనపరిశీలనలో నాకవితకే యాస్థానము లభించినది. అగ్రనాయకులు అభినందనగ్రంథమును పారితోషికమును ప్రశంసాపత్రమును నాకు నొసంగిరి. శ్రీ కాశీలో శ్రీ శ్రీ సదానందభారతీస్వాములవారిసాన్నిధ్యమున మహాపండితులసమక్షమున నాకపాలీశ్వరవిభూతిని మూడుదినములు సాంతముగావినిపించితిని.ఆసభలకు నధ్యక్షతనువహించిన శ్రీ పండిత సుబ్రహ్మణ్యశాస్త్రిమహోదయులు హిందూవిశ్వవిద్యాలయ పూర్వమీమాంసా ప్రధానాధ్యాపకులు కాశీమూర్ధన్యపండిత వరేణ్యులు నాకపాలీశ్వరవిభూతిపై నమూల్యాశయము నొసంగిరి. దాని నావిభూతిలో ప్రచురించితిని. ఇంతేకాదు, కపాలీశ్వరవిభూతికి సమగ్రముగా హిందీ

భాషలో ననువాదముచేసి నాకొసంగి తమ యుదారాశయ మును వెల్లడించిరి. పై వానిచే నావిద్యార్థిదశలోని సంస్కృత కవితాసంకల్పమీడేరినదని భావించి స్వవిషయము నింతగా విస్తరించితిని.

మాకులదైవమగు శ్రీ వెంకటరమణమూర్తిని ప్రస్తుతించుచు నీ "శ్రీనివాస విభూతిని" రచించితిని. ఆపరాత్పరుడు శ్రీనివాసమూర్తి నాతల్లిదండ్రులకు నాయభిజనులకును శాశ్వతశాంతిని ప్రసాదించుగాకయని వేడుచు నీకృతిని కీ॥ శే॥ నాతలిదండ్రులకు సమర్పించుచున్నాను.

ఆర్యా॥ శ్రీమత్పావనవెంకమ వెంకటరామాభిధానవిఖ్యాతౌ।
కృత్యాఽనయా విభూత్యా ప్రీయేతాం మే ప్రసూజ
నయితారౌ॥

వాసా సూర్యనారాయణశాస్త్రి.



సౌరాష్ట్రదేశాన్తర్గత సుదామపురీ వాస్తవ్యానాం విద్యాలంకారాణాం దైవజ్ఞచూడామణీనాం సామవేదాచార్యాణాం రామదాస సంస్కృతపాఠశాలా ప్రధానాధ్యాపకానాం

శాస్త్రి రేవాషంకర్ బేచర్‌లాల్ త్రివేది

మహోదయానామభినన్దనమ్.

అయి! గీర్వాణవాణీ పీయూష పిపాసవో విద్వాంసః! మయాద్య గౌతమీతీరవాసీ నరసన్నపేట వాస్తవ్యః వాసేప నామక శ్రీ సూర్యనారాయణశాస్త్రీ మహాత్మా పూర్వపుణ్య పుంజేనదృష్టః అనేన విద్వత్కవిచంద్రేణ విరచితాం శ్రీకపాలీశ్వర శ్రీనివాసవిభూతి ద్వయీం కవిముఖా దేవశ్రుత్వా పరమాపమమాం ప్రీతిమభ్యవిందమ్. సేయంకృతిద్వయీ నాగరాక్షరైః ముద్రాపయిత్వా యదిప్రకాశ్యేత తర్హిన కేవలం భారతీయాః కిన్తుఖణ్డాన్తరవాసినోపి జానీయుః కీదృశీవాస్యవాక్ ఛటా కీదృగ్వామాధుర్యమితి, సాదరమిమాం కృతిద్వయీం పఠతాం భగవత్సాలోక్యముక్తిర్భవిష్యతీతిమే నిశ్చయః. సేయమాంధ్రీ శ్రీసాయనమాధవాచార్యాదిభిః ప్రాచీనమహోదయైః యాదృశీం శ్రియపుష్యత్ తాదృశీం శ్రియమనేనవిద్వత్కవిచంద్రేణ పుష్ణాతీతి మేభావనా. భగవతీ గీర్వాణసరస్వతీ తమిమంచిరాయుష్మన్తం బహుకృతికర్తారం మహాయశస్వినం చకరోత్వితి మే ఆశంసా. ఇ తి శ మ్.

సౌరాష్ట్రమండలాంతర్గత సుదామపురీవాస్తవ్యః
దైవజ్ఞచూడామణిః విద్యాలంకారః
సామవేదాచార్యః రామదాస సంస్కృత
పాఠశాలాప్రధానాధ్యాపకః

రాజమండ్రి
28-8-52

(సం) రేవా శంకరశాస్త్రీ—పోర్ బందర్.

శ్రీ :

సౌరాష్ట్ర దేశములోనిసుదామపురిలో నివసించువారును,విద్యాలంకారులు, దైవజ్ఞచూడామణులును, సామవేదాచార్యులు రామదాస సంస్కృతపాఠశాలా ప్రధానాధ్యాపకులగు శాస్త్రి రేవా షంకర్ బేచర్ లాల్ త్రివేది మహాశయుల

యభినన్దనమునకు అనువాదము.

దేవభాషామృతపానమునుగోరు విద్వాంసులారా! నేను గౌతమీతీరమున నరసన్నపేటవాస్తవ్యులగు శ్రీవాసా సూర్యనారాయణ శాస్త్రుల్లువారిని నాపూర్వపుణ్యవిశేషమున నేడు దర్శించితిని. వారిచే రచింపబడిన "కపాలీశ్వర శ్రీనివాస విభూతులను" కవిముఖమున నేవిని పరమానందభరితుడ నయితిని. ఈకృతులను నాగరాక్షరములతో ముద్రించి ప్రకటించినచో భారతీయులేకాదు ఖండాన్తరవాసులుగూడ శాస్త్రిగారి వాక్ప్రవాహము అందలి మాధుర్యమును తెలిసికొనగలుగుదురు. భక్తిశ్రద్ధలతో నీవిభూతులను పఠించువారికిభగవత్సాలోక్య ముక్తిగలుగుట నిశ్చయము. ఈయాంధ్రభూమి తొంటి సాయన మాధవాచార్యాది మహాపురుషులచే నేశోభను పోషించుకొన్నదో యట్టిశోభను ఈవిద్వత్కవిచంద్రునిచే పోషించుకొనుచున్నది యనుట సత్యదూరముగాదు.

భగవతియగు సరస్వతీదేవి యీకవిచంద్రుని బహుకృతికర్తనుగాను దీర్ఘాయుష్మంతునిగాను చిరయశస్వినిగాను చేయుగాతయని నాప్రార్థన.

28–8–1952 } (సం) శాస్త్రీరేవాషంకర్ బేచరులాల్ త్రివేది
రాజమండ్రి } (పోరుబందరు)



క వి శి రో భూ ష ణః

వాసా సూర్యనారాయణశాస్త్రి

నరసన్నపేట

ఓమ్

శ్రీ శ్రీనివాస విభూతిః

శ్లో. సత్తా [illegible] విభవే [illegible]
లక్ష్మీలీలావి[illegible]సాక్షి[illegible]విభాగ[illegible]।
వేద వ్యాసం [illegible]
స్వామిన! సుజ్ఞానదాయక! జగన్నాథ! శ్రీనివాస! ౧

తా. సత్తాస్వరూపుడవయ్యును, పెక్కు దివ్య[illegible]ధరించినవాడును, లక్ష్మి లీలావిలాసములకు సాక్షివగు [illegible]వాడును. సర్వవేదములకు [illegible] పరమపురుషుడవగు [illegible]వాడవు. ఓ శ్రీనివాస స్వామి! నమస్కరించుచున్నాను.

[illegible]నాం వా సుకృత[illegible]చ [illegible]
[illegible]నాం వా [illegible]చ [illegible] నైవ [illegible]।
[illegible] మస్తే [illegible]
స్వామిన్! సుజ్ఞానదాయక! జగన్నాథ! శ్రీనివాస! ౨

తా. స్వామి! నీ నామపారాయణచే పుణ్యములు వృద్ధిని పొందిన పొందుగాక, పాపములు క్షీణించినను క్షీణించుగాక, వానిపైన నాకు లోభము లేదు, నీనామము అమృతమని [illegible] నిత్యము గానము చేయుచున్నాను. ఏ ఫలాపేక్షచేగాదు.

ధూర్తాం లక్ష్మీం [illegible]
[illegible]లాం [illegible]।
[illegible] భక్తిం [illegible]
స్వామిన్! ౩

తా. వంచనా స్వభావము గలదియును, నీతిని, వినయమును నశింప చేయునదియును, మెఱుపువలె చంచలమును, మదమును, మన్మథవికారమును పెంపొందించునదియు నగు ధనలక్ష్మిని, నే యాచింపబోను. సర్వకల్యాణ మూలకందమగు నీచరణభక్తినే యాచింతును. ప్రసాదింపుము దానినే దేవా!

శ్లో. క్లేశానాం వా సకలనిచయాన్మోదమానస్సహిష్యే
దుఃఖానాం వా సముదితఫలం యావదేవానుభోక్ష్యే।
భక్తేర్ధారా స్రవతి యది మే మానసాత్త్వత్పదాబ్జం
స్వామిన్! ౮

తా. సర్వక్లేశముల సముదాయమును సంతోషముతో సహింపగలను, సర్వదుఃఖముల ఫలము ననుభవింపగలను. నాహృదయమునుండి వెలువడిన భక్తిధార నీపాదాబ్జములవరకు ప్రవహించెనేని సర్వశ్రమల నోర్వగలను,

మృత్యుర్నామ స్థిరతరమహావిస్మృతిః కిం తతో భీః
సంసారాన్నః ప్రభవతి మహాభీతిరత్యన్తదుఃఖాత్।
నాన్యా రక్షా తవ పదయుగీపాంసులేశానులేపాత్
స్వామిన్! ౯

తా. సుషుప్తికాలములో సర్వమును మఱతుము. అది యస్థిరము. ఆమఱపే యత్యన్తముస్థిరమగుచో మృత్యువందురు. సుషుప్తి యందఱకు నానందమే. కాన మృత్యువువలన మాకు భీతిలేదు. సర్వదుఃఖరాశియగుసంసారమువలనే మహాభీతి. నీపాదధూళిని పూసుకొనినగాని యాభీతి తొలఁగదు.

శ్లో. న స్వారాజ్యం భువనమహితం నాపి వా పారమేష్ఠ్యం
నైశ్వర్యం వా ప్యణిమమహిమాద్యష్టసంఖ్యావిభిన్నమ్।
అగ్రే స్థాతుం ప్రభవతి భవద్భక్తి సామ్రాజ్యలక్ష్మ్యాః
స్వామిన్! ౬

తా. సర్వలోక పూజ్యమగు స్వర్గరాజ్యముగాని, సత్యలోకముగాని, అణిమ మహిమ, మున్నగు నష్టైశ్వర్యములసంపత్తిగాని, నీభక్తిసామ్రాజ్య లక్ష్మి ముందర నిలువజాలవు. నీభక్తునకు గలుగు నానందము బ్రహ్మాదులకు గూడలేదు.

తారం గాయత్యమృతమధురాం త్వత్కథాం నారదే వా
పద్మాక్ష్యాం వా చరణకమలే సాధు సంవాహయన్త్యామ్।
శ్రోతుం యాచే కరుణజలధే! మామకీనాన్విలాపాన్
స్వామిన్! ౭

తా. అమృతమువలె మధురమైన నీగాథలను నారదుడు గానము చేయునపుడుగాని, లక్ష్మీదేవి నీపాదపద్మములనుతనకరములతోనొత్తునపుడు గాని, నామొఱలను వినవేడుదును. అవియే మంచిసమయములుస్వామీ !

షాడ్గైర్విహార్యైస్త్రిభిస్సహితా తావకీ దివ్యమూర్తిః
సత్యజ్ఞానప్రమదమగవిభవై ర్వ్యల్లితేవాత్త దేహైః।
ఆవిర్భూతా ప్రమదవివశం మానసం మే విధత్తాం
స్వామిన్! ౮

తా. తనువు దాల్చిన సత్య, జ్ఞానానందములో యనునట్లు నీదివ్య మూర్తియందు త్రిపుండ్రములు భాసిల్లును. వానిని దర్శించి నామనస్సు సంతోషవరవశమగు గాత.

శ్లో. సంమథ్యన్తే యది తవ కథాక్షీరపాథోధిపూరాః
సంజాయన్తే సురసురభయః కల్పవృక్షా స్సుధాశ్చ।
దేవశ్రేణ్యా విబుధముదధిర్నిర్మమన్థే సుధాం తాం
స్వామిన్! ౯

తా. నీదివ్యకథానే పాలసంద్రమును మథించినచో వేవేల కామధేనువులు కల్పవృక్షములు అమృతములు ఉదయించి యుండెడివి. దేవతలు ఈరహస్యము నెఱుంగక యమృతమునకై క్షీరసముద్రమును మహాప్రయాసముతో మథించిరి. అనగా నీకథలు అన్ని కోర్కెలను పుష్కలముగా నీయగలవు.

మన్దస్మేరస్మితలవసుధావిప్రుషస్తోయవర్షీ
లక్ష్మీస్వవిద్యుద్విలసితతనుః స్నిగ్ధగంభీరకణ్ఠః।
కాలామ్భోదస్త్వమసి శమయన్ భక్తసంసారతాపాన్
స్వామిన్! ౧౦

తా. మందహాసలవము లను సుధాబిందువులను వర్షించునదియును, లక్ష్మియను మెఱపుచే ప్రకాశించునదియును, స్నిగ్ధగంభీరధ్వని కలదియును, భక్తుల సంసారతాపములను శమింపచేయునదియును, వర్షాకాల మేఘమవు నీవుగదా !

కల్యాణానాం త్వమసి శరణం శ్రేయసాం జన్మభూమిః
విశ్రాన్తిస్త్వం సకలజగతాం ప్రేమసర్వస్వసారః
ఆపన్నానామభయవసతిస్త్వం [illegible]నబోధః
స్వామిన్! ౧౧

తా. నీవు సర్వమంగళములకు నివాసస్థానము. అన్ని శ్రేయస్సులకు జన్మభూమివి. నీవే సకలజగత్తులకు విశ్రాన్తిభూమివి. నీవే ప్రేమసర్వస్వ పారగామివి. ఆపదలపొందినవారికి నీవే యభయప్రదాతవు. నిన్ను సేవించు వారికే ముక్తి చేకూరును.

శ్లో. మస్తస్మేరస్మితమధురుచీప్లావితం తే ముఖేన్దుం
చిన్తాతన్తూత్కరరచయావనికాన్తరాంశే ఉద్వేగ్నేన [illegible]।
ప్రహ్లాదం మే నయనయుగళీ విస్తృతాం వీక్షమాణా
స్వామిన్! ౧౨

తా. నాచిన్తలను తంతువులచే నిర్మితమైన తెరచాటున ప్రకాశించుచు మందహాసమను సుధాప్రవాహముచే తడపబడిన నీముఖచంద్రుని నా కనుగవ దర్శించి సంతసము నందుగాక.

చేతోడోలా ప్రవిచలతి మే రాగపాశానుబద్ధా
భూయోభూయః కమలభవనస్యాణ్డకోటీస్స్పృశన్తీ
తాం వారోఢుం సహ కమలయా ప్రార్థ్యసే [illegible]!
స్వామిన్! ౧౩

తా. రాగమను పాశములచే బద్ధమయి బ్రహ్మాణ్డముల కొనలను తాకుచు నామనస్సను ఉయ్యాలయూగుచున్నది. లక్ష్మితోగూడ నా [illegible] ఆగుటకు నా వేడికోలు స్వామీ!

లోలాపాఙ్గైస్స్ఫుటులకుటిలైర్గోపికానామజస్రం
సౌన్దర్యశ్రీస్తవ కబలితా దృష్టిదోషస్తతస్స్యాత్।
తచ్ఛాన్త్యై మే హృదయకమలా సన్నిధిస్తేన తే స్యాత్
స్వామిన్! ౧౪

తా. చంచలములు కుటిలములగు గోపికలలోలాపాంగములచే నీ సౌందర్యలక్ష్మి నిత్యము పానముచేయబడుచున్నది. దానిచే నీకు దృష్టిదోషము చేకూరును. అది మంచిదిగాదు. నామనస్సను వికారపుకోతిని నీచెంతమం చుకొందువేని యాదోషపరిహారమగును.

త్రృష్ణావల్లీవలయవలితే రాగపుష్పాభిరామే
సంకల్పాలీ ఖగకులకలస్వానకోలాహలాఢ్యే!
చేతఃకుంజే విహర రమయా భవ్యలీలావతార!
స్వామిన్! ౧౪

తా. తృష్ణయను తీగెలచె చుట్టుకొనబడినదియును రాగమను పుష్పములచే మనోహరమును, సంకల్పసముదాయ మను పక్షుల కలకల ధ్వనుల చేతను, కోలాహలమగు నాచిత్తమను పొదరింట లక్ష్మితోగూడ విహరింపుము ఓలీలావతార!

తుల్యావస్థం కలయ కరిణా ప్రాక్త్వయా రక్షితేన
జ్యాయో మోహప్రకరమకరగ్రస్తమేనం సుదీనమ్।
త్రాతుం నాథ! త్వమసి చతురస్సర్వకారుణ్యరాశే!
స్వామిన్! ౧౫

తా. నాడు గజేంద్రుడు మొసలిచే పట్టుబడి నిన్ను ప్రార్థించెను. నేను గొప్ప మోహమను మొసలిచే పట్టుబడి నీకై మొరలిడుచున్నాను. గజేంద్రుడు నేనును సమానులమే. నన్ను వానివలె రక్షింప నీవే వలంతివి.

గంగా వారాంనిధిరపి పురా తాపసాభ్యాముభాభ్యాం
సమ్యక్క్లృప్తే తవ తు చరితం నైవ కేనాపి పీతమ్।
పారావారే తవ గుణసుధావారిరాశేర్న చాస్త్రాం
స్వామిన్! ౧౬

తా. గంగజహ్నుమహర్షిచేతను సముద్రము అగస్త్యునిచేతను పూర్తిగా పానముచేయబడినవి. నీకథాసరిత్సాగరములు సర్వలోకములచే నెంత పానము చేయబడినను అపారముగా మిగిలియేయున్నవి. నీగుణ సుధా సాగరమునకు పారావారములులేవు,

శ్లో. సంఖ్యాతుం తే శుభగుణగణాన్నాలమాసన్సురేన్ద్రాః
మాయాశక్త్యా గణితధరణీపాంసవోఽపి ప్రకామమ్।
క్వో నామాహం తవ గుణగణాన్ఖ్యాతు మత్యన్తముగ్ధః
స్వామిన్! ౧౭

తా, తమ మాయాశక్తిచే దేవతలు భూపరాగములను లెక్కించియు నీకల్యాణములను లెక్కింపజాలరైరి. అత్యన్తమూఢుడనగు నేనెక్కడ? అనియనంత కల్యాణ గుణరాశియెక్కడ?నాతరమా? లెక్కింప శ్రుతి॥ "విష్ణోర్నుకం వీర్యాణి ప్రవోచం, యఃపార్థివానివిమమే రజాగ్ంసి,- సంఖ్యాతా దేవమాయయా"- అనుశ్రుతి ప్రమాణము,

తత్తే నామ శ్రవణపుటయోర్దివ్యమాధుర్యధారా
తత్తే రూపం నయనదళయోః పర్వసమ్పత్సమృద్ధిః।
సా తే గోష్ఠీ ప్రసితమనసాం పారణా సామృతాన్నా
స్వామిన్! ౧౮

తా. నీనామము చెవులకు మాధుర్యధార. నీరూపము కనుగవకు పండుగ. నీప్రసంగము భక్తులకు అమృతంపు విందు.

శ్లో. తాం తే దివ్యాం సుచరితకథాం సర్వపాపఘ్నధారాం
పాయంపాయం సురమునిముఖా నారదాద్యా న తృప్తిమ్।
తాదృగ్భాగ్యం సకృదపి చ మే దీనబన్ధో! దేహి
స్వామిన్! ౨౦

తా. సర్వపాపాపహారమగు నీచరితమును నారదాది మునులు ఎన్ని సారులు పానముచేసియు తృప్తినొందరు, నిచ్చలు పానముచేయుచునేయుం దురు. ఆ భాగ్యమును నాకొకసారియైనా ప్రసాదింపరాదా? ఓదీనబంధువారా!

పారావారస్సకృదివ సుధాం నిర్జరేభ్యః పురాణాత్
భక్తైస్సద్భిర్మథితమథితా త్త్వత్కథావారిరాశేః।
భూయోభూయో వితరతి సుధాం సర్వలోకాభిరామాం
స్వామిన్! ౨౧

తా. క్షీరసాగరము మథింపగా దేవతలకు ఒకసారియే యమృతము నిచ్చెను. నీకథాసుధాసాగరము ఎన్నిసారులు మథించినను భక్తులకు నమృతమును సర్వసమృద్ధిగా నిచ్చుచునేయున్నది.

స్రగ్దామాలాస్సకలజగతీశోభనాః కాయమానాః
మన్దో హాసస్సకలజగతీమోహనస్స్నిగ్ధగాత్రః।
వక్త్రజ్యోత్స్నా విలసతితరాం మాన్మథీ [illegible] యాత్రా
స్వామిన్! ౨౨

తా. నీపూవులమాలికలు సర్వజగములకు మంగళకరములైన పందిళ్లు. నీచిఱునగవు సర్వజగమును మోహింపచేయు చూర్ణము. నీముఖకాన్తి మన్మథుని జైత్రయాత్రయై విలసిల్లును.

శ్లో. త్వం మే మాతా భవసి జనకస్సద్గురుస్త్వం సఖేష్టా
మిత్రం విత్తం త్వమసి సకలం యన్మమ ప్రేమసారమ్।
మా మాం ముఞ్చ ప్రకృతికృపణం నిశ్చరణ్యాగ్రిగణ్యం
స్వామిన్॥ ౨౩

తా. నీవే నాతల్లివి, తండ్రివి, సద్గురువు, ఉపదేశకుడవు. మిత్రుడవు, నాసర్వధనము నాసర్వప్రేమసారము నీవే, దీనుడను దిక్కుమాలినవన్ను విడువకుము స్వామీ!

శ్లో. ఉద్గచ్ఛన్తీం పశుపతిముఖాన్నామపీయూషధారాం
పాయంపాయం గిరిపరసుతా స్వాన్తతృప్తింప్రయాతా।
తాదృగ్భాగ్యం కథముపనమేన్మాదృశాం దుర్భగాణాం
స్వామిన్ ౨౪

తా. పరమేశ్వరుని ముఖమునుండి వెలువడు నీనామామృతధారను పార్వతి నిచ్చలుపానముచేయుచు తృప్తినొందదాయెను. అట్టిభాగ్యము నా వంటిభాగ్యహీనులకు ఎట్లు పొందనగును?

స్వచ్ఛేచ్ఛిత్తం భ్రమర ఇవ మే బద్ధ చాఞ్చల్యభావం
పాదామ్భోజే సకృదపి తవ ప్రీతిసంసక్తిమేయాత్।
అంతస్సాక్షిన్ దమయ తదిదం దుర్గమం దుర్గ్రహం
స్వామిన్ ౨౫

తా: నాచిత్తము తుమ్మెదవలె చంచలమయినను నీపాదపద్మముపై నొకసారియయినను ప్రీతియుండెడిది. అట్టిదిగాదు, అంతస్సాక్షివై నీతమగుదానిని వంతస్సాక్షివిగాన దానిపోకడల నెఱింగి శిక్షింపుము.

శ్లో. మాయా నామ ప్రకృతిరుదితా తావకీ సర్వకర్త్రీ
త్వత్తో నాన్యా సకలజగతీనర్తనప్రక్రియాణామ్।
నాట్యాచార్యా భవతి నను సా నిర్విలిప్తః కథం స్యాః
స్వామిన్ ౧౬

తా. మాయ యనగా నీప్రకృతి నీస్వభావము. అదియే సర్వమునకు కర్త్రి. ఈలోకనటనలన్నిటికిని నామాయయె నాట్యాచార్య. నీస్వభావమగు మాయ నీకంటె వేరుకాజాలదు. మాయాకృతములన్నియు నీయవిగాన నీవు విర్లిప్తుడవుకావుసుమీ. శ్రుతి॥ మాయాంతు ప్రకృతిం విద్యాన్మాయినంతు మహేశ్వరం—"అని. "శక్తిశక్తిమతోరభేదోపచారః" శక్తికి నాశక్తికిగల వానికిని భేదములేదు. అని న్యాయము.

వ్యాజస్తుతిః

శ్లో. తం త్వా స్రష్టుం చరణపతితః ప్రార్థయామాస కో వా
మృత్యోర్వక్త్రే వివశపతితైర్జీవిభిః కో వినోదః।
వైషమ్యం తే ప్రకృతి సహజం మూలబీజం ప్రతీమః
స్వామిన్ ౧౭

తా. నీపాదములపైబడి మమ్ము సృజించుము అని యేజీవిఅయినా ప్రార్థించి యుండెనా? మృత్యుముఖములో వివశులమైపడిన మాతో నీకు వినోదమన నెట్టిది? సమానులతోనే వినోదము. నీప్రకృతిలో వైషమ్యముగలదు. అదియె సృష్టికి బీజము. విషమస్వభావముచేతనే మమ్ము సృజించితివి. అని నింద. సత్వరజస్తమోగుణాత్మకమైన ప్రకృతి సామ్యావస్థలోనుండిన పది లయము. విషమావస్థలోనుండిన సృష్టి ప్రవర్తించుననిశాస్త్రము.

శ్లో. స్వేచ్ఛావృత్తిర్నిరవధిమతిః కిఞ్చిదుద్భిన్నమోహః
ధన్యాస్సత్త్వశ్శతగుణతయా జాతిరాస్తే తిరశ్చామే।
నానాక్లేశైర్వలితలులితం మానుషం జన్మ ధిక్ ధిక్
స్వామిన్ ౨౮

తా. ఓదేవా। జంతుసంతతికి స్వేచ్ఛాజీవనముగలదు. వాని బుద్ధితో కపట తంత్రాదులుసున్న. మోహమన్ననో యదియు నీషణ్మాత్రము-మాకు పైదోషములన్నియు నూరురెట్లు మితిమీరియున్నవి. సర్వక్లేశములకు భాజన మైన యీమానవ జన్మము ఎందులకిచ్చితివి? ఛీ-

శ్లో॥ గోపీవక్షోరుహగిరితటీనిత్యసంఘర్షణాద్వా
సాత్రాజిత్యాస్సురసుమకృతే పాదసంతాడనాద్వా।
కాఠిన్యం తే హృదయమగమన్నాధునా వ్యుజ్ఝహాతి
స్వామిన్ ౨౯

తా. గోపికల స్తనములను పర్వతములయొక్క నిత్యము సంఘర్షణవల్లనో లేక నాడుసత్యభామ పారిజాతకుసుమమునకై తన్నిన తాపు వల్లనో నీహృదయము కాఠిన్యము నొందినది. అది నేటికిని తొలగలేదు. కఠినహృదయుడవై మామొఱల నాలకింపక యున్నావు.

వక్షోభాగే న భవతి లసత్కౌస్తుభో నామ రత్నం
కాఠిన్యం తే హృదయకుహరాదుద్గతం సంప్రతీమః।
యన్నో దీనానపరశరణాన్నేక్షసే సానుకమ్పః
స్వామిన్ ౩౦

తా. నీవక్షస్సున ప్రకాశించునది కౌస్తుభరత్నముగాదు. నీహృదయములోనుండి బయటికి వెడలివచ్చినకాఠిన్యము సుమీ. అనన్యశరణ్యుడవు

దీనులము, మమ్ము దయతోనాదరింపక యున్నావు. రజోగుణము రక్తవ
ర్ణము. దానినుండి పుట్టిన కాఠిన్యమున్నూ రక్తవర్ణమే, కౌస్తుభమున్నూ
అట్టిదేకాన మూర్తీభవించిన కాఠిన్యమే యుత్ప్రేక్ష—

శ్లో. నైర్గుణ్యం తే శ్రుతిషు గదితం తత్కథం తేఽనుకమ్పా
రక్షాయోగః కథముపనమేత్ప్రోక్తధా నిష్క్రియస్య।
తం త్వామజ్ఞః శరణమగమం నిర్గుణం నిష్క్రియం చ
స్వామిన్ ౩౧

తా. నీవు నిర్గుణుడవని సర్వవేదములు ఘోషించును. అట్టితరి
నీయెడ దయాగుణమెట్లు పొసగును. వేదము నిష్క్రియుడవనికూడ ఘో
షించును; అట్టియెడ రక్షణక్రియ యెట్లుపొసగును. నిర్గుణుండవు నిర్క్రి
యుడవు నిన్ను దయచూడు, రక్షించు, అనివేడుట మాయజ్ఞానమేయగును

ఏకాకీ సన్విహరసి మహాత్కష్టమేతత్ప్రతీమః
జీవాన్సన్తి ప్రియసహచరాస్తుల్యరూపాః పరార్ధ్యాః।
ప్రత్యక్షం తైర్విహర నహి తే న్యూనతా తావతా స్యాత్
స్వామిన్ ౩౨

తా. నీవు ఏకాకివై విహరింతువు. అది కష్టమని మాతలంపు. నీతో
సమానరూపులు సహచరులయిన జీవులు సంఖ్యాతీతులుగలరు. వారితో
ప్రత్యక్షముగా విహరింపుము. దానిచే నీకు న్యూనతకాదు. జీవులకు ప్రత్య
క్షదర్శనమిమ్మని ప్రార్థన.

శ్లో. ఈషత్కృత్వా జలధిమథనే దేవతానాం హిసాహ్యం
లక్ష్మీస్సం రత్నం ద్వయమపహరన్ సర్వలోకైకసారమ్।
మాయావిత్వం ప్రథయసి జగద్వ్యాప్తనే సర్వథా త్వం
స్వామిన్ 33

తా. క్షీరసముద్రమధన సమయమున దేవతలకు కొలదిగా సహాయ మొనరించి సర్వలోకసారమైన సిరిలచ్చిని కౌస్తుభరత్నమును మెల్లగా సేకరించితివి. ముల్లోకములను వలలో వేయు నీమాయాశక్తి యెంతయేవి మెచ్చుకొనదగినది.

సర్వారంభపరిణయనవిధౌ యా తు మాతే విభూతిః
సా మే తిష్ఠేత్ క్షణమపి వశే త్వన్నియోగాద్విధేయా
చిన్తాశోకౌ గగనకుసుమశ్రీముపెౌ కిం న కుర్యాం
స్వామిన్ 34

తా. సర్వకార్యములను సంతరింప సర్వసమర్థమగు నీశక్తిసంపద నీయాజ్ఞచే నొక్కక్షణమైనను విధేయురాలై నావశమందుండినచో నీజగమున చింత. శోకమనువానిని నామరూపములు లేకుండచేసి యుందును. అన్ని శక్తులుకలిగియు మమ్ము చింతాశోకములో ముంచుచున్నావు.

ఏకా పత్నీ పరమచపలా సా ద్వితీయాఽచలాత్మా
పూర్వః పుత్రశ్శ్రుతిజడమతిః కామచారో ద్వితీయః।
తేనైవాసి శ్రుతిషు గదితో నిర్గుణస్సంగదూరః
స్వామిన్ 35

తా. నీప్రథమభార్య సిరిలచ్చి పరమ చపలస్వభావముగలది, రెండవ భార్య భూమి జడాత్మ, నీప్రథమపుత్రుడు బ్రహ్మ వేద జడుడు. రెండవ పుత్రుడు మన్మథుడు, కామచారి. కావుననే వేదములు నీవు నిర్గుణుడవు నిస్సంగుడవని ఘోషించును.

శ్లో. అంగుల్యగ్రైర్గణయితుమలం తావకీనావతారాః ।
నాలం భూమేరణుభిరపి వామామకీ నావతారాః
నాయాసో మే క్వచిదపి పునర్గణ్యతే భాగ్యహీనాత్
స్వామిన్ 31

తా. నీయవతారములను కొనవ్రేళ్ళతో లెక్కింపవచ్చును. దశావతారములని యర్థము. నాయవతారములు అనగా జన్మలు భూపరాగములచే గూడ గణింపనలవికానివి. అనంతకోటి జన్మలనెత్తితిని. నీయవతారములను లోకము ఎలుగెత్తి పొగడుచున్నది. నిర్భాగ్యుడనగు నాయాయాసమును లెక్కించువా డొక్కడునులేడు.

అజామిళం చరితమనృతం కిం ను వా దంతిరక్షా
కిం ద్రౌపద్యాస్సదసి వసనైర్మానరక్షాపరిశస్తిః।
రక్షాదీక్షా సపది జగతాం సర్వథో ద్యాపితా వా
స్వామిన్ 32

తా. అజామిళుని, గజేంద్రుని నీవు కాపాడుట అసత్యములా? ద్రౌపదికి చీరెల నొసంగి మానరక్షణ చేయుటకూడ నసత్యమేనా। లేక జగములను కాపాడే దీక్షావ్రతమునకు ఉద్యాపనచేసివేసితివా? కారణము చెపుము. మమ్మేల రక్షింపవైతివి?

శ్లో. పశ్యన్సర్వంహృదివసతిర్వృత్తమస్మత్క్రియాణాం
యత్తే మౌనం భవతి నితరామంశతోఽంగీక్రియైవ,
సిద్ధ్యేత్తావః ఫలమవిషమం తేన సద్వాప్యసద్వా
స్వామిన్ ౩౮

తా. నీవు మాహృదయములయందే నివసించి మేముచేయు కార్య కలాపములన్నిటిని చూచుచుందువు. ఏమియు చెప్పవు. మౌనమర్ధాంగీకారము. కావున మేము మంచిచేసినను, చెడుగుచేసినను సగపాలు ఫలము నీకందు తప్పదుసుమీ! కాన మంచికే మమ్ము ప్రోత్సహింపుము.

ఆపన్నైస్తే యదపి వచసా సంప్రతిశ్రుత్య దైవాత్
దత్తం న స్యాద్యది పరభసః కర్ణమాక్రామసి త్వమ్।
నైతామీక్షే శ్రితజనమనోఽభీష్టదానేషు దీక్షాం
స్వామిన్ ౩౯

తా. ఆపదలకు జిక్కినవారు మ్రొక్కులు మ్రొక్కి వానిని జెల్లించ నిచో వారిపీకలు నులిపి మ్రొక్కులను చెల్లింపచేసికొందువుకాని యాశ్రితులకోర్కెలను నెరవేర్చుటలో నిట్టిదీక్షను చూడజాలకున్నావు,

కా తే క్రీడా పరికృతిరివ స్వైర్జీవిభిః కర్మబద్ధైః
నానాయోనిస్థితిగతివశాదాత్తదుర్వాసనాఢ్యైః।
రాశీభూతైరపి మహిమభిస్త్వైర్విహర్తుం యతేథాః
స్వామిన్ ౪౦

తా. మాయాశక్తికిలోనై కర్మబద్ధులమయి నానాయోనులందు స్థితిగతులచే దుర్వాసనా వాసితులమయిన మావంటిజీవులతో నీకు క్రీడతగదు నీక్రీడకై మమ్ము సృజించితివని యదితగదు. సమానులతోనే క్రీడతగును

కాన ద్యులోక ముప రాశీభూతములగు నీమహిమలతో విహరింప యత్నిం పకుము. "శ్రు॥ త్రిపాదస్యామృతందివి"- ఇక జీవసృష్టిని మానుమని ప్రార్థన.

శ్లో- ఏకా పత్నీ తవ కిల విభో! సర్వసమృద్ధిధాత్రీ
తద్వచ్చాన్యా సను వసుమతీ రత్నగర్భా చ, భూయః
పత్నీమూలాదుదితవిభవః కిన్ను వాదాతుమిష్టే
స్వామిన్ ౪౧

తా. నీభార్యలలో నొకతె సర్వసంపదలనిచ్చు సిరిలచ్చి, రెండవది వసుమతి, రత్నగర్భయగు భూదేవి. భార్యలమూలమున వైభవమునొందిన వాడు పరులకు నేమియివ్వగలడు-

తత్తద్గాత్రాత్తవ సమభవన్పఞ్చభూతాని సమ్యక్
విజ్ఞాయన్తే స్ఫుటగుణతయా లోకతో వేదతశ్చ।
కస్మాదఙ్గాత్సమభవదియం సంసృతిర్నామభూతం
స్వామిన్ ౪౨

తా- నీయంగములనుండియే. వేర్వేఱు గుణములుగల పృథివ్యాది పంచమహాభూతములు జనించినట్లు వేదములు లోకములు ఘోషించును. శ్రు॥ ప్రాణాద్వాయురజాయత, నాభ్యాఆసీదంతరిక్షం, శీర్ష్ణోద్యౌస్సమవర్తత, పద్భ్యాం భూమిర్దిశః శ్రోత్రాత్" ఇత్యాది— ఈ సంసారమను పెనుభూతము ఏ నీయంగమునుండి జన్మించినదో యెఱుఁగజాలక యున్నాము.

శ్లో. కాన్తానాం తే కనకనిచయే కాఙ్క్షదీహాం దురాపాం
నిర్మాయ త్వం సకలజగతాం తద్విలాసాననీయాం।
సమ్యక్పశ్యన్ పరిథయసి కథం నిష్కళంకాత్మభావం
స్వామిన్ — — — ౪౩

తా. కాన్తాకనకములయందు నూహింపరాని కోర్కెను సర్వలోకములకు నీవే కలిగించితివి. వాని విలాసములను అంతస్సాక్షివై నీవే చూచుచున్నావు. ఇట్టినీవు నిష్కళంకుడవు నిర్లిప్తుడ వెట్లు కాగలవో మేము ఊహింపజాలకున్నాము.

హావైర్భావైర్మధురలలితైర్వేణుగానైరనూనైః
ముగ్ధా గోప్యస్త్వ సమభవన్ నిత్యదాస్యో నిరీహాః
సేవాతుల్యం ఫలితమసకృద్దేహి మహ్యం భూమ గోప్యాః
స్వామిన్ — — — ౪౪

తా. నీహావభావవిలాసములచేతను, నీవేణుగానముచేతను. ముగ్ధ లగు గోపికలు నిచ్చలు నీకు దాసీలయి నిరపేక్షతో సర్వసేవలనుచేసిరి. నేను ముగ్ధగోపికనుకాను. సేవానురూపమయిన ఫలమునిమ్ము.

రాధాదేవ్యా అధరమధుసారధారాముదారాం
పాయంపాయం పునరపి ముహుః త్వాసి నాత్తా [illegible]
తేనాస్మాకం విపినరుదితం ప్రార్థనాస్సంప్రసృప్తాః
స్వామిన్ — — — ౪౫

తా. రాధాదేవియొక్క అధరామృతమును త్రాగి త్రాగి మత్తిలి పటినో యుంటివి. కావుననే మాప్రార్థన లన్నియు నరణ్య[illegible] లగుచున్నవి, వినవు- కాపాడవు.

శ్లో. ఉచ్చైర్నిన్దాం సదసి కలయన్ చేదిరాడాప ముక్తిం
స్తావంస్తావం మధురవచనైర్ముక్తిమాపుః కిలైకే।
కర్తుం నిన్దాం స్తుతిమపి తథా నాహమత్యన్తమీశే
స్వామిన్ — — — ౪౬

తా. శిశుపాలుడు తుదిముట్ట సభలో నిన్ను నిందించి ముక్తినొందెను. మహర్షులు ప్రియవచనములతో నిన్ను స్తుతించి ముక్తినిగైకొనిరి. అట్లు నిందాస్తుతులను చేయ శక్తుడను కాను. నాగతియేమి?

తత్తే చిత్తం విషమయమభూత్పూతనాస్తన్యపానాత్
తాదృశ్యాసీత్తవ తనులతా శేషఫూత్కారవాతైః।
అంతర్బాహ్యంతః ప్రస్రుమరవిషో నామృతం దాతుమీష్టే
స్వామిన్ ... ... — ౪౭

తా. పూతన విషముతో నిండిన స్తన్యమును త్రాగుటచే నీమనస్సు విషపూరితమాయెను. నీకు శయ్యయగు శేషుని ఫూత్కారవిషవాయువుల నిత్యసంపర్కముచే నీశరీరమున్నూ విషపూరితమయ్యె. ఇట్లు లోను బయటను విషమయుఁడగువాడు అమృతమును=సుధను= మోక్షము నెట్లు ఈఁగలవాడు? విషమయుడు విషఫలమునె యిచ్చును.

అఙ్గాదఙ్గాత్సమజని తవ శ్రీపతే! పఞ్చబాణః
సర్వా సృష్టిస్తదనుసరణాత్సర్వసంక్షోభమేతి।
తస్మాదేనాం విపదముచితం నిర్విషాం తే విధాతుం
స్వామిన్ — — — ౪౮

తా. నీయంగప్రత్యంగములనుండియే మన్మథుడు జన్మించినాడు- నీపుత్రుడు. వాని ప్రభావముననే లోకము సర్వదా క్షోభములలో మునిగి

తేలచున్నది. కామమే సర్వక్షోభలకు మూలకందము. కామజనకుడవగు నీవే యీ యాపదను తొలగించుట సముచితము- ఎవరితప్పును వారే దిద్దుకొనవలయునుగదా!

శ్లో. సర్వాన్ లోకాన్ నయనయుగలీమీలనోన్మీలనాభ్యాం
హన్తుం స్రష్టుం ప్రభవసి విభో! కర్మణాం మామకానామ్।
మూలచ్ఛేదే ప్రభవసి న కిం మాయయా మారమన్య
స్వామిన్ — — — ౧౮

తా. స్వకనురెప్ప తెఱచినంతనె జగముల సృష్టియగును. మూసినంతనె లయము అగును. అట్టియనంతశక్తిగల నీవు మాప్రారబ్ధాదికరతలను నశింపజేసి ముక్తినొసంగజాలవా? నమ్మువారెవరు? సాకులుచెప్పకు. ఈ మాయానాటకమును కట్టిపెట్టుము.

యావద్భక్తిః పరిణతిమియాత్తావదాచారబంధః
యూనోరంతర్విలసతిరసాస్వాదసంజాతమోదే
కా నామాస్థా విగళితరసోద్దీపనాది ప్రబంధే
స్వామిన్ ౧౯

తా. భక్తి నీయెడ పూర్ణపరిపాకమును నొందువరకును జాతి మత కులతత్త్వాచారాదుల నిర్బంధముండును. పిదప నవసరముండదు. యువతీ యువకులు రసాభ్యంతరులగుతరి నుద్దీపనవిభావాదుల ప్రసక్తి యుండబోదుగదా।

త్యక్త్వా మంగామపి సహచరీం సంవసన్నద్రిదుర్గే
మాయా వేషైర్వనమలికలం సర్వథా సంచినోషి।

కిం త్రైరగ్యైరుదితవిభవై స్త్వావదేకాకిన స్తే
స్వామిన్ ... ... ॥౧॥

తా- ప్రియసహచరియగు మంగమ్మనుగూడ దూరమునందే విశ్లే షాగ్రిదుర్గమున నివసించుచు పెక్కుమాయవేసములను వేయుచు విష్కలముగా ధనమును సంపాదించుచున్నావు- ఏకాకివగు నీకి ధనరాసు లచే నేమిప్రయోజనమో యెఱుంగరాదు,

శ్లో. అభ్యాసో౽యం కథముపగమేత్ కుఙ్చ్యతా తే కరాగ్రే
మాయా నామ ప్రథితవిభవా యావదుద్భాన్తిమాయాత్।
వాతే వాతి ప్రచురవిధయా పత్రకంపో న కిం స్యాత్
స్వామిన్ ... ... ॥౭॥

తా. ఓఐంద్రజాలికుడా! నీచేతిలో మాయయను నెమలిపు౯ ఛ చిక యాడునంతవరకు మాకు ఈ శరీరమే నేను అనువట్టి యధ్యా సము=భ్రాంతి తొలగదు. వాయువు వీచునంతవరకు ఆకులు కదలక మానవు. మాశరీరాత్మభ్రాంతియె యవిద్య. దానికి నీవేకారణము.

పూజామిష్టాం తవ చరణయోరర్పితాం క్షాళయిత్వా
తత్రోద్భూతా దివిజతటినీ తేన నార్చా స్థిరా స్యాత్।
హేయామస్మద్దురితపటలీం క్షాళనాయార్పయామః।
స్వామిన్ ... ... ॥౮॥

తా. మేము ప్రీతితో నీపాదములయం దర్పించిన పూజాద్రవ్యతతి అను నీపాదములయందు జన్మించిన గంగవెనువెంటనే కడిగివేయును. క్షణకాలమైన మాపూజ నిలువజాలదు, కావున త్యాజ్యమైన పాపములనే నీపాదముల వర్పింతుము, వాని క్షాళన మాకు నభీష్టమేకదా!

శ్లో. తత్తే నామ శ్రవణమధురం త్వత్కథా సౌధవృష్టిః
సా తే చిన్తాప్రమదరసఝురీ యత్త్వదీయం ప్రియం తత్
హాలజ్వాలా భవతి నితరాం తావకీ విస్మృతిర్నః
స్వామిన్ ౧౮

తా: నీనామ, శ్రవణమంగళము, నీకథ, యమృతవృష్టి. నీచింతన యానందరసప్రవాహమె. నీయది సర్వము ప్రియమే. కాని నిన్ను మఱచుటమాత్రమే హాలాహలవిషజ్వాల యగునుసామీ॥

యాచే భవ్యాం గళితరజసం వృత్తిమవ్యాజరమ్యాం
సాక్షాత్కారాం కరుణసుధయా ప్లావితామస్తమోహామ్।
యద్వా తద్వా భవతు జననం యత్ర కుత్రాపి యానా
స్వామిన్॥ ౧౯

తా. రజోగుణసంబంధములేనిదియు, నిష్కపటమును సర్వత్రసాక్షాత్కారమునే విలసిల్లునదియును, దయయను నమృతధారచే తడపబడినదియు, దానిచేతనే మోహము లేనట్టిదియునగు, నొక రమ్యమైన మనోవృత్తిని మాత్రము నాకు ప్రసాదింపుము. నీచిత్తమువచ్చినతావున, నీవిచ్చిన యోనియందు. నీకు తోచిన విధమున. నాకు జన్మము నిమ్ము. దానికై నిన్ను నెన్నడు వేధింపను.

నిశ్శేషం వా సకలజగతీం మోహయిష్యన్ విలాసైః
మోహిన్యాసీస్త్వమసురలిప్త్రేః స్థాణుమప్యాశ్రుతస్త్వమ్।
మాయాజాలే శివ న చ పతేత్ కో ను జన్తుస్త్వచేతాః
స్వామిన్ ౨౦

తా. నీవిలాసములచే మిగులలేకుండ సర్వమును మోహింపజేయ నెంచి మోహినీరూపమునుదాల్చి స్థాణువును = ఈశ్వరుని = మొరడును గూడ నాకర్షించితివి. నీమాయయను వలలో సచేతనుడెవ్వడు చిక్కడు? పరమేశ్వరునికే నీమాయ దాటశక్యముకానిది. మాగతి తడవనేల? నీమాయను నీవే యుపసంహరింపవలయును.

శ్లో. పాంసఃపున్నాత్యశ్రుదసి బలిసభ్యప్రాపిత్రౌ వాపి ఘూదాః
దేవ్యా లక్ష్మ్యాశ్చ కరసరసిజైర్మర్దితౌ వాపి సమ్యక్ ।
శ్రీపాదౌ తే న చ విజహతః పద్మజాతానురక్తిం
స్వామిన్ ౧౮

తా. బలిచక్రవర్తిచే సభలో చక్కగా కడుగబడినను లక్ష్మిచే నిత్యము మర్దితములైనను నీ శ్రీపాదములు బురదసంబంధమును వీడవు, పద్మరాగమును విడువవు. అని స్తుతి.

స్నేహేనాక్తం చతురకలయోద్వర్తితం మోహచూర్ణైః
భక్త్యా ధౌతం సపది కలయన్ త్వాం శుచిం సంవిధాస్యే।
హృత్పీఠం మే ప్రకృతిమలిన! ప్రీతివృత్త్యాధిరోహ
స్వామిన్ ౧౯

తా. ఓస్వామీ! నీవు ప్రకృతిసంబంధమున మలినుడవు. సంతసముతో నాహృదయమను పీఠము నధిష్ఠింపుము. నాస్నేహమను తైలముచేత తలయంటెదను. మోహమను చూర్ణముచే నలుగుపెట్టెదను. భక్తియను గంగచే తానమాడించి నిన్ను శుచిగా చేయుదును. ఈశ్వరుడు ప్రకృతి మలినుడు. జీవుడు అవిద్యామలినుడని శాస్త్రసంప్రదాయము. వానిమాలిన్యము తొలగినజీవుని మాలిన్యమును తొలగి తరించును.

అవతారప్రశంసా



శ్లో. పారావారపరికలితపరిచ్ఛిన్నముద్రే సముద్రే
కీదృక్ప్రీతిస్తవ విహరతో మత్స్యరూపేణ జజ్ఞే
మోహాబ్ధౌ మే విహర సతతం నాస్య పారం న చాన్యత్
స్వామిన్ 7

తా. నీవు లక్షయోజనములు పరిమితిగల మత్స్యరూపివై విహరించు టకు రెండు ఒడ్డులమధ్యనున్న సముద్రము సరిపడలేదు. దాన నీకు జలవిహారప్రీతి నెరవేరలేదు. నామోహమను సముద్రమునకు పారావారములు రెండునులేవు. నీచిత్తానుసారము శరీరమును పెంచి విహరింపుము. నీదిక్కున నామోహము ప్రసరించుగాకయని ప్రార్థన.

కూర్మో భూత్వా జలధిమథనే ధారయన్మన్దరాద్రిం
సర్వశ్లాఘ్యాం గిరిధర ఇతి ఖ్యాతి మాత్మన్యధత్సే ।
రోమ్ణామగ్రైస్త్రిభువనధరాన్ బిభ్రతాం నో న కిఞ్చిత్
స్వామిన్ ౬౦

తా. క్షీరసముద్రమథనసమయమున మందరపర్వతమును మూపున దాల్చి లోకమందరిచే గిరిధరుడవు అను మహాఖ్యాతిని బడసితివి. నేనుప్రతి రోమకూపమునే నాశ్చర్యకరగతి మహాపాపమను పర్వతమును ధరిం తును. ఎవ్వరును పొగడరు.

మగ్నామబ్ధౌ భువముదహరః క్రోడరూపం దధానః
సంసారాబ్ధౌ సతతపతితానస్మ కిన్ను నాలంబసే నః ।

తేన వ్యక్తా నను వసుమతీ వ్యక్తమేవ ప్రియా తే
స్వామిన్ ౬-౧

తా. సముద్రములో మునిగిన భూమి నుద్ధరించుటకై వరాహ రూపముదాల్చితివి. సంసారసముద్రములో నిత్యము మునిగిననన్ను నుద్ధరింపవలెనుమాత్రము హస్తావలంబన మీయవు దీనిచే వసుమతి రత్న గర్భయగు భూదేవి ప్రియురాలైనట్లు తెలియుచున్నది గదా. వసు=జలము, ధనము—వసుమతియన నీరుగలది, ధనముగలది యని రెండర్థములు.

శ్లో. అంతస్సాక్షిన్! తవ తను సవిధే దర్శిన స్తాన్ ...
నంతశ్శత్రూన్ క్షితిజనతతే ర్నాశి భేత్తుం ప్రసన్నః
ఏకం భిత్వా నృహరివపుషా కిన్ను నామ ప్రతిష్ఠా
స్వామిన్ ౬-౨

తా. నీవు అంతస్సాక్షివి. నీచెంతనే కామక్రోధాదిశత్రువులు విచ్చలు విజృంభించుచున్నారు. వారిని భేదింప సమర్థత్వము మాత్రము లేదు? పెద్దయట్టహాసముతో నృసింహావతారమునెత్తి యొక హిరణ్యకశిపుని భేదించిన నేమిప్రతిష్ఠ నీకబ్బును?

భిక్షావృత్తౌ పరమపురుష! స్వాస్య నీహో ...
మామాశ్రిత్య ప్రచర, సతతం తేన తేఽభీష్టసిద్ధిః।
కుబ్జో భూత్వా బలిమఖమగా, నావ్యభూదిష్టసిద్ధిః
స్వామిన్ ౬-౩

తా. ఓ వామనరూపా! నీకు బిచ్చమెత్తుట యందే కోర్కె యున్నదయించెనేని నన్ను నంటి సంచరింపుము, నీకోర్కెలు ఫలించును. ముష్టివిచ్చలో

మేము ఆరితేరినవారము. తొల్లి బలిని మూడడుగులు యాచించితివి. రెండడుగులు మేరయే లభించెను. నీకోర్కె పూర్తి కాలేదు. కాన మావలె ముష్టివిద్యయందు నీకు చాతుర్యము చాలదు.

రామో భూత్వా పరశుపరుషాం వృత్తిమాశ్రిత్యదూరా
ద్భూమేర్భాగాజ్జలధిజఠరం సాధు నిష్కాసితోఽసి
భక్తోపేక్షా పరమపరుషా వృత్తిరిత్యేవ విద్ధి
స్వామిన్ ౭౮

తా. పరశురాముడవై పరశువును చేబట్టి ఇరువదియొకసార్లు క్షత్రియులను వధించి పౌరుష్యమునుజూపితివి. అందుననే భూభాగమునుండి సముద్రములోనికి వెడలగొట్టబడితివి. భక్తులమగు మమ్ముపేక్షించుట యంతకంటెను పరుషవృత్తియని తలపోయుము.

ప్రాజ్యే రాజ్యే పరమగహనే దణ్డకాయాం నివాసః
తుల్యప్రీత్యా యది సమభవత్సూర్యవంశప్రదీప!
చిత్తారణ్యే కిమితి న వసేర్మామకీనే నిమేషమ్
స్వామిన్ ౭౯

తా. ఓ రామచంద్రా! విశాలమగు కోసలరాజ్యమునందును దండకారణ్యమునందును నివసించుటలో నీకుప్రీతి. సమానమేయందురు. అది నిజమగుచో నాచిత్తమనునరణ్యములో నిమేషకాలమయినను నివసింప నేల యిచ్చగింపవు? నాచిత్తములో నివసింప నిచ్చగింతువేని నీదండకారణ్యవాసమును లోకము నమ్మునుజుమీ—

రామాంశేన ప్రథయసి ముహుర్మద్యపానానుషక్తిం
కృష్ణాంశేన ప్రథయసి ముహుర్జారతాం చోరతాం చ!

కో వాక్షేపః సకలజగతామేకనాథస్య తే స్యాత్
స్వామిన్ ౬౬

తా. బలరాముడవై మితిమీరి త్రాగుదువు-కృష్ణావతారమున జారచోర శిఖామణివి. సర్వలోకములకు నీవు ఏకైకనాథుడవు. నిన్ను నాక్షేపించగలవాడెవ్వడు? అని నింద. సర్వవస్తువులను దహించు నగ్నికివలెను సర్వత్రవీచు వాయువుకువలెను. మంచిచెడుగుల విభాగము నీకు లేదని సత్యార్థము.

బౌద్ధో ధర్మః ప్రచురవిధయా కిన్ను భోగానుభూతిః
కిం వా మౌనం సకలజగతి ప్రాజ్యసంతాపమగ్నే ।
నైతద్యుక్తం సకలజగతామేకనాథస్య తే స్యాత్
స్వామిన్ ౬౭

తా. సకలజగత్తు నేడు ఘోరతరసంతాపములో మునిగియున్నది. జగములకు నీవు ఏకైకనాథుడవు. భోగముల ననుభవించుచు మౌనముద్రలో మెలంగుట బౌద్ధధర్మముగాదు, సర్వభూతములను పరమకరుణతో కాపాడుటయే బుద్ధధర్మము,

సర్వాం సృష్టిం ప్రశమితకథాం కల్కిరూపేణ కర్తుం
సంపాద్యేతే పరమవిషమే క్రౌర్యసర్వాభిసారే
కిం వా యత్నస్సపది క్రియతే పూర్వవన్నాసి గమ్యః
స్వామిన్ ౬౮

తా. సర్వసృష్టిని ఏకకాలమున సంహరించుటకు మహాక్రూరత్వరాశి సంపాదింపవలయునుగదా! అందుకై నేటినుండి ప్రయత్నమును చేయుచుంటివి కాబోలు, మేము ఎంతప్రార్థించినా పూర్వమువలె [illegible]

యావద్వాణీ ప్రసరతితరాం తావతా నిన్దితో౽భూః
నిన్దాస్తుత్యోర్న కిమపి భిదా సర్వసత్తాత్మనస్తే।
నిన్దా దోషాన్ స్తుతిరపి గుణాన్వక్తి సర్వం త్వమేవ
స్వామిన్ ౯

తా. వాపలుకు ఎంతవరకు ప్రసరించునో అంతవరకు నిన్ను నిందించితిని. సర్వసత్తాస్వరూపియగు నీకు నిందయు స్తుతియు నొక్కటె- నింద దోషములను చూపును. స్తుతి గుణములనుజూపును. గుణదోషములు రెండును నీ స్వరూపములే. నీవు కాని యెద్దియును జగమున లేదు. కాన నిన్ను నిందించినా స్తుతించినా, మాకు సమానమే. సర్వము నీవే యను బుద్ధినిమాత్రము నిలుపుము.

మూర్త్యా శ్యామా దరవిహసితే పాణ్డువర్ణాభిరామా
కిఞ్చిద్రక్తా నయనయుగలే వార్ధికన్యానురక్తా।
కాచిద్వ్యక్తిస్సరసమధురా సన్నిధత్తాం మదన్తః
స్వామిన్ — — — ౧౦

తా. శరీరమున నల్లనిదియు, చిఱునగవున తెల్లనిదియు, నేత్రాంతములఁ నెఱ్ఱనిదియును మహాలక్ష్మియందుననురక్తమును, సరసమును మధురమునగు వ్యక్తి నాయంతరంగమున సర్వదా సన్నిధివి చేయుగాత.

నైకః పక్షస్సకలసుగమస్తాదృశో నాయకో వా
వైరాయన్తే ప్రతికలమహో నాయకాస్స్వార్థలోలాః
ఏకో నాథస్త్వమసి జగతాం దేహి నస్సామ్యబుద్ధిమ్
స్వామిన్ — — — ౧౧

తా. సర్వజనులకు పొందదగిన పక్షముగాని అట్టినాయకుడుగా కావరాదు. నాయకులు స్వార్థలోలురై ప్రతిక్షణము తమలోతాము కలహించుచున్నారు. సర్వజగంబులకు నీవొక్కడవే నాథుడవు. అందఱకోన్న సామ్యబుద్ధిని ప్రసాదింపుము.

ఏకచ్ఛత్రాం కలిరధికృతిం సర్వతస్సంప్రయుఙ్క్తే
ధర్మః క్షీణః ప్రతికృతికృపణో యత్ర కుత్రాపి లీనః।
ఉద్యుఙ్క్ష్వాతః పునరపి విభో! ధర్మరక్షార్థ మారాత్
స్వామిన్ — — —

తా. కలిపురుషుడు అంతటను ఏకఛత్రాధిపత్యమును చలాయించుచున్నాడు. ధర్మము కృశించి స్వభావదీనమై యెచటనో దాగియున్నది. ప్రభో! ధర్మరక్షణకై తిరిగి యుద్యోగింపుము. "ధర్మసంరక్షణార్థాయ సంభవామి యుగేయుగే" అను ప్రతిజ్ఞ నంపాదింపుము.

తాపైస్తప్తా సకలధరణీ వహ్నినా వేల్లితేవ
స్వస్థో జన్తుః క్వచిదపి పునర్దృశ్యతే నైవ లోకే।
కాలాంభోదస్సమయ ఇతి తే ముఞ్చ కారుణ్యధారాః
స్వామిన్ — — — ౨౩

తా. ఈ సర్వభూమి అగ్నిచుట్టు అలమికొనినట్లు తాపతప్తమైనది సుఖించుప్రాణి యెచటను గావరాదు. వర్షకాలమేఘమువలె నీకరుణామృతధారల నంతట వర్షింపుము. మమ్ము దయచూడుము. తాపశాంతిచేయుము

శిష్టాచారాః పరముపరతాస్స్వైరకామానురోధాత్
సంసారోఽసౌ వ్యథయతి ముహుస్సర్వపాపానుబంధీ।
అత్యాసన్నా సపదిచరమా సా దశా కింకరోమి
స్వామిన్ — — — ౨౪

తా. సేవావృత్తిమూలమున శిష్టాచారములన్నియు నడుగంటినవి. సర్వపాపములకు పుట్టినిల్లగు సంసారము పీడించుచున్నది. చివరిదశ సమీపించినది. చేయుటకు నేదియు గానరాదు. ఈ సంసారమును తరించుటకు నేమిచేయించెదవో నీదేభారము.

అన్తర్భేదాః పరమగహనాః పాల్యతత్పాలకానాం
రాజ్ఞామన్తః కలహశిఖినో ధూమ్యమానాస్సమన్తాత్।
దాసీభూతా భరతజననీ యాచతే త్వాం శరణ్యాం
స్వామిన్ ... — — ౨౫

తా. ప్రజలకు ప్రభువులకు లోలోన విభేదములు పెచ్చుపెరుగుచున్నవి. రాజులలో కలహాగ్నులు రవులుకొనుచున్నవి. భారతభూమి దాసియై కుందుచున్నది. నిన్ను రక్షణ వేడుచున్నది.

నాన్యద్యాచే పునరపి భవో మానుషో మే యదిస్యాత్
గాతుం గీతిస్సరసకవితా సౌహృదం సర్వగామి।
మోహావేశస్తవచరణయోరస్తు నిత్యానపాయః
స్వామిన్ ౨౬

తా. నాకు తిరిగీ మనుష్యజన్మము ప్రసాదింతువేని యితరములైన ధనధాన్యాదులను యాచింపను నీనామగానము. సరసమగుకవిత, అంతటి సుహృద్భావము నీపాదములయందు సంతతమోహమునుమాత్రమే ప్రసాదింపవేడుదును,

కాకాకోలో భవతు యదివా క్షుద్రవృత్త్యైయవాగూః
యూష్ణాలభ్యాదమృతకబళా త్స్వాదురేవ త్రివారమ్!

ఆగర్భాన్మే పరిహార ముపాలుస్వంచితాం దైన్యరాశిం
స్వామిన్ — — ... ౨౭

తా. అడుగుకొనితిను సమృతకబళముకంటె గంజియైనను శాకాహారమైననుమేలు. పుట్టినదిమొదలు నిచ్చలుపెరుగు నాదైన్యరాశిని పరిహారింపుము.

తృష్ణా ఘోరా యది సువిజితా కిన్ను నామాజితం స్యాత్
ప్రేమార్ద్రం వా యది చహృదయం కుత్ర వాన్యత్ర నాకః
నామాస్వాదే తవ యది రుచిః కాను ముక్తిర్వరాటో
స్వామిన్ — — — ౨౮

తా. ఒకతృష్ణను జయింతుమేని యిక జయింపరాని దెద్దియును లేదు. సర్వమును జయించినట్లె. హృదయము సర్వత్ర ప్రేమతో పొంగి పొరలెనేని స్వర్గమని వేరొకచోటలేదు. తనహృదయమే స్వర్గసుఖము నిచ్చును. నీనామామృతము నాస్వాదింప రుచిగలిగెనేని ముక్తియనునది యొకగుడ్డిగవ్వవిలువ చేయదుసుమీ.

యద్యత్పుణ్యం సకలనిగమే సర్వతీర్థేషు వా స్యాత్
తత్తత్సర్వం సకృదపి భవన్నామపారాయణాత్స్యాత్ ।
తస్మే జిహ్వా పిబతు భవతో నామపీయూషధారాం
స్వామిన్ — ... — ౨౯

తా. సర్వవేదపారాయణమునందు నేపుణ్యములుగలవో, సర్వతీర్థసేవనమునందు నేపుణ్యములు గలవో యాయాపుణ్యములు నీనామపారాయణలో నిమిడియున్నవి. కాన నోదేవా! నానాలుక సర్వదా నీనామామృతమును పానముచేయుచుండునుగాత—

నద్యాస్తీరే సరసవసతిస్సాధుభిర్నిత్యగోష్ఠీ
విద్యాసఙ్గో జఠరశిఖినస్తాపశాన్తిర్యథాస్యాత్ ।
తావద్యాచే కరుణజలధే! సా హి మే నాకసమ్పత్
స్వామిన్ — — — ౨౦

తా. నదీతీరమున చక్కనినివాసము. సజ్జనులతో ప్రసంగము. విద్యావ్యాసంగము కడుపుమంట చల్లారునంత యన్నమును ప్రసాదింతువేని యదియే నాకు స్వర్గసుఖము, ఇతరమును కోరను.

ఐదంపర్యం నిగమవచసామిన్దుచూడాబ్జయోన్యోః
ధౌరంధుర్యం విహితనిజపదసముద్యోగనిర్వాహణాయ।
పారంపర్యం శ్రితజనతతేస్త్వత్పదాబ్జం ప్రపద్యే
స్వామిన్ — — — ౨౧

తా. వేదవాక్కులకు తాత్పర్యభూతమును శివునకు బ్రహ్మకు తమ తమ యుద్యోగములను నిర్వహించుటకు భారవాహియును, నిజభక్తులకు వంశపరంపరాగతమునగు నీపాదపద్మమును శరణువేడెదను.

బాల్యం తావద్విగలితమభూద్యౌవనం చాపి లీనం
కౌమారం చ ప్రచలితమభూద్వృద్ధతా వృద్ధిమేతి ।
నైవ శాన్తిం వితరసి విభో! కిఞ్చిదేతావతాపి
స్వామిన్ — — — ౨౨

తా. నాబాల్యదశ జారినది, యౌవనము అణగిపోయినది. కౌమార దశయు చలించినది. వృద్ధత్వము హెచ్చుపెరుగుచున్నది. నేటికిని ఏశాంతి లేదు. నీవు

దేవాస్సన్తు పరిమితఫలదాః ప్రార్థ్యమానాశ్చిరాయ
ప్రార్థ్యో దేవస్త్వమసి జగతాం భుక్తిముక్తిప్రదాతా
చిన్తామాత్రాద్వితరసి మహాదర్శనం దేవదేవ
స్వామిన్ — — — ౮౩

తా. చిరకాలము ప్రార్థింపగా పరిమితఫలమునిచ్చు దేవతలు పలువురుగలరు. వారిని ప్రార్థింపనేల? అంటఁబడును భుక్తినిముక్తిని ప్రసాదించు నీవొక్కఁడవె ప్రార్థింపదగినవాఁడవు. చక్కఁగా చింతించినచే ప్రత్యక్షదర్శనమునిత్తువు. ఏమి నీప్రసన్నత.

కత్యాసన్వా జగతి పితరః కత్యభూవన్ గృహిణ్యః
పుత్రాః పౌత్రాః కతికతి గతా నాస్తి సంఖ్యా హి తేషామ్
తత్రాప్యత్ర ప్రసరతి పునర్మోహ ఏష ప్రభూతః
స్వామిన్ ౮౪

తా. ఎందరో తల్లులు, తండ్రులు, భార్యలు, పుత్రపౌత్రాదులు గతించిరి. వారిసంఖ్యకు మేరలేదు, నామోహము పైపెచ్చు ఇతరత్రకూడ ప్రసరించుచున్నది. వానినణచుము.

ఆరామే వా సభగపవనే దేవతామన్దిరే వా
నద్యాస్తీరే సుభగపులినే సుస్థితో నిర్వికల్పః—
ధ్యాతుం చిత్తే తవ పదయుగం దేహి పూర్ణావకాశం
స్వామిన్ ౮౫

తా. మెల్లని గాలివీచుతోఁటయందుగాని, దేవాలయమందుగాని, మంచియిసుక తిన్నెలతో నొప్పు నదీతీరమందుగాని స్థిరముగా కూర్చొ

శ్లో. యత్తే ప్రియః యదపి మమ వా తద్ధి దేయం ప్రభో స్తే
నోత్పశ్యామి ప్రథమునిదితం తేన దేయం ద్వితీయమ్।
నైజాహంతాం చిరముపచితామర్పయామి ప్రసీద
స్వామిన్ ౯౬

తా. నీకు ప్రియమైన వస్తువునుగాని నాకు ప్రియమైనవస్తువును గాని నీకు సమర్పించుట పాడి. నీకు ప్రియమెద్దియోనేనెఱుఁగను. నాకిష్టమై నాలో పుట్టలు బలిసియున్నది నాయహంకారము. దానినే నీకు సమర్పించుకొందును. ప్రసన్నుడవు కమ్ము. దానిచే నిరుపరకు నద్వైతము సిద్ధించునుగదా.

ప్రేయాన్ సర్వప్రియతరసతీపుత్రవిత్తాదికేభ్యః
శ్రేయాన్ సర్వప్రియతరఫలప్రాపకేభ్యస్సురేభ్యః।
త్వం మే నిత్యం భవసిభగవన్ ప్రేమసారావతార!
స్వామిన్ ౯౭

తా. నాకత్యన్త ప్రియతరములయిన దారపుత్ర విత్తాదులకంటె నీవే ప్రియతముడవు. అభీష్టఫలములనిచ్చు నింద్రాదిదేవతలకంటె నీవే శ్రేష్ఠుడవు. నీవేసర్వప్రేమావతారుడవు. నిన్నే ప్రేమింతును, భజింతును

యేషాం చిత్తే సదయహృదయా వృత్తయస్సంలలన్తే
యేషాం వాచో వినయనిచుళాస్త్వత్కథా గంధలిప్తాః
నిత్యం తైర్మే భవతు మధురాసఙ్గతి స్త్వత్ప్రసాదాత్
స్వామిన్ ౯౮

తా. ఎవరిహృదయములందు కరుణామయములగు వృత్తులు తాండవించునో, ఎవరిపలుకులు వినయమునంటి నీకథాప్రసంగములతో పరిమళించునో వారితో నిత్యము నాకు సంగతికలుగునట్లు ప్రసాదింపుము.

శ్లో. కారుణ్యం తే జగతి విదితం ప్రార్థ్యమానోఽపి శశ్వత్
నాలమ్బం మే వితరసి యతః కర్మణాం ప్రాక్తనానామ్।
ఘోరాం మన్యే పరిణతి దశాం నాస్తి తే క్రౌర్యలేశః
స్వామిన్ — — — ౨౯

తా. నీకారుణ్యము సర్వలోక విదితము. ఎంతవేడినను నాకునాలబము నీయకున్నావు. నాపురాతనకర్మల ఘోరపరిణామమనియే భావింతును నీయెడ క్రౌర్యము లేశమునులేదు.

సర్వత్రాసి త్వమసి సకలం నైవకిఞ్చిత్త్వదన్యత్
సాక్షాత్కర్తుం నభవసి తథాప్యన్తరో జీవకోట్యా।
కాసా మాయా తవబత జగద్దుర్విభావ్యాన్తరార్థా
స్వామిన్ — — — ౩౦

తా. స్వామీ! నీవు అంతట నిండియుందువు. అంతయు నీవే. నీవు కానివస్తువు ఎద్దియులేదు. అయినను జీవకోటి నిను కనుగొనజాలక యున్నది. నీమాయయొక్క యంతరార్థము ఏరికిని నూహింప శక్యము కాకయున్నది. ఏమి వింత?

కాలాగ్నేర్వా జఠరకుహరాన్మృత్యుదంష్ట్రాన్తరాళాత్
యద్వా హాలాదుదభవదసౌ సంసృతిర్ఘోరరూపా
ఏతన్నామస్మృతిరపి మహాఘోరసంతాపజంఝా?
స్వామిన్ — — — ౩౧

తా. ప్రళయకాలాగ్ని గర్భకుహరమునుండి యుద్భవించినదో లేక మృత్యువుయొక్క కోఱలనడుమనుండి జన్మించినదో లేక హాలాహలజ్వాలలనుండి యావిర్భవించినదో ఈ ఘోరరూపమైన సంసారము. నీవి

నామమును స్మరించినంతమాత్రముననే ఘోరసంతాపము అలముకొనును. అంతకుమించి మెలంగుదును.

శ్లో. ఆకౌమారం తవపదయుగీం సర్వదా సంస్మరామః
ప్రాణోత్క్రాన్తి ప్రచలితమహావేదనాసన్నివృత్త్యై।
శశ్వచ్ఛాన్తిం వితరసి నహి నాస్తి మే తత్ర లోభః
స్వామిన్ — — — ౯-౨

తా. నాకు జ్ఞప్తిగలిగినది మొదలు నీపాదపద్మములను సర్వదా అనాయాసమరణమై చింతింతును. ముక్తిని ప్రసాదింపుము; లేక మానుము. నాకు దానిపై లోభములేదు. ఈగండము తప్పిననదియే నాపట్ల మహాఫలము.

హృత్పీఠాగ్రే వినయవలితే భక్తిసామ్రాజ్యలక్ష్మీ
మావాహ్యాహం విహితవిధిభిః పూజయన్నస్తమోహాః।
క్రీడామ్యాహో! ప్రముదరసఝరే మజ్జనోన్మజ్జనాభ్యాం
స్వామిన్ — — — ౯-౩

తా. మంచి నడువడితో కొలువుదీర్చిన నాహృదయపీఠాగ్రభాగమున నీచరణసరోజ భక్తి సామ్రాజ్యలక్ష్మి నావాహనముచేసి, యథావిధిగా పూజయొసర్చి మోహమునువీడి యానందరస ప్రవాహములో మునిగి తేలుచు క్రీడింతును స్వామీ.

దివ్యాదివ్యప్రథితవిభవోద్భాసిభిస్తైఽవతారైః
లోభూయన్తాం శమితకలుషైః కాచన ప్రీతి రాస్తే।
గోపీజారే మధురలలితే బర్హిబర్హావతంసే
స్వామిన్ — — ... ౯-౪

తా. దివ్యములు మానుషములగు ప్రభావములచే నొప్పుచవియును పాపశాన్తిని చేయునవియగు నీయవతారవిశేషములు పెక్కులు ప్రకాశించుచునుగాత. నెమలిఫింఛమును దాల్చి మధురవిలాసములచే నెసలారు గోపీజారునియందు నొకవింతప్రీతిగలదు. లోకము వింతవింత రుచులు గలదిగదా.

శ్లో. జేజీయన్తాం కరుణరసఝరీస్లావితాన్తే కటాక్షాః
లక్ష్మీలీలావిలసనరసాస్వాదనిత్యప్రమత్తాః।
లోకశ్రేణీసముదనకలాసక్తతారబ్ధదీక్షాః
స్వామిన్ ... — — ౯౫

తా. సిరి లచ్చి లీలావిలాసరసముల నాస్వాదించి మత్తిల్లనవియును. లోకశ్రేణులను రక్షింప బద్ధకంకణములును, కరుణారసముచే పొంగి పొరలునవియునగు నీకటాక్షములు లోకోత్తరముగా జయించునుగాత.

ఓంకారాన్తర్విరచితపదాం తావకీం మూర్తిమిష్టాం
ధ్యాయంధ్యాయం సకలజగతీనిర్విశేషాత్మరూపాం!
సంసారాబ్ధిం సపది తరసా తర్తుమీశే పరేశ!
స్వామిన్ — — — ౯

తా. ప్రణవములోన వెలుంగునదియును! సర్వప్రపంచ సృష్టిస్వరూపమును మాకునిష్టమునువగు నీదివ్యమూర్తిని పలుసారులు ధ్యానించి వెనువెంటనె వడిగా నీసంసారసాగరమును దాటుచున్నాను.

ఆత్మారామం సకలజగతీబోధనవ్యాభిసారం
జ్యోతిశ్శాన్తం నిగమవచసామన్తరుద్యోతమానమ్ ।
భూమాద్వైతం జగదుపశమం చిన్తయామశ్శివం త్వాం
స్వామిన్ ౯౭

తా. ఆత్మారాముడవు సర్వజ్ఞానస్వరూపుడవు. జ్యోతిర్మయుడవు శాన్తుడవు ఉపనిషద్వాక్యములలోన ప్రకాశించువాడవు కేవలాద్వైక స్వరూపుడవు సర్వప్రపంచాన్తర్యామియుడవు సర్వసంగాతీతుడవునైన నిన్ను చింతించువారము.

శ్లో॥ మాతా పితా ప్రయతచరితైర్బాంధవైర్మే పురాతైః
ధ్యాతో నిత్యం త్వమసి బహుధా తేన పుణ్యేన వాపి।
ఉద్ధార్యోఽహం కలిమలమహాపంకగర్తేనిమగ్నః
స్వామిన్ ౯౮

తా. నాతలిదండ్రులు నియమబద్ధ జీవితచరిత్రగల నాపూర్వపురుషులు నిన్ను కులదైవమని పలువిధములుగా ధ్యానించియున్నారు. కలికాల పాపములను బురదగోతిలో మునిగియున్న నన్ను వారల పుణ్యవిశేషముచేనయినను ఉద్ధరింపుము. నాచేతలన్నియు పాపములే కానిమ్ము.

శ్వేతన్తాం తే సకలభువనే కీర్తిలక్ష్మీవిలాసాః
దోధూయన్తాం దురితనిచయా నామపారాయణాత్తే।
ప్రహ్లాదన్తాం తవ చరణయోర్నిత్యభక్త్యా జగత్యః
స్వామిన్ ౯౯

తా. నీకీర్తి లక్ష్మీవిలాసములు సర్వలోకములయందు తెల్లగా వెలుంగుగాక. నీనామ పారాయణచే సర్వదురితములు పటాపంచలగునుగాక. సర్వజగత్తులు నీపాదములయందు భక్తిగలిగిప్రహ్లాదము నొందునుగాత.

యన్నాస్మంగళ్యం సరసకవితా దివ్యగంగాప్రవాహే
యన్నాస్మంగళ్యం సహృదయహృదాభోగరాకేన్దుబింబే
తత్తే భూయాదుదితముదితం మంగళం మంగళాత్మన్
స్వామిన్ ౧౦౦

తా. సరసమగు కవితా గంగాప్రవాహమునను సహృదయులహృదయములందును నేమాంగళ్యముగలదో యదితోదితమై యామాంగళ్యము నీకగునుగాత.

శ్లో. శ్లోకై రేభిశ్శతపరిమితైర్నిందితో నాస్తుతో వా
నాహం జానే పునరపితథాభిన్నవృత్తైః కరిష్యే
శిక్షా రక్షా ద్వయమపి భవాన్నైనభీర్నాసి మోదః
స్వామిన్ — ... — ౧౦౧

తా. ఈ మందాక్రాన్తవృత్తశతముచే నిన్ను నిందించితినో లేక స్తుతించితినో నేనెఱుంగను. తిరిగి వేర్వేఱువృత్తములచే నట్లేచేయుదును. శిక్షయు రక్షయు రెండును నీవే. నాకు భయములేదు సంతోసములేదు.

అపి కథముదజృంభద్దుష్కలిః పుష్కలాంఘ్రి
రపి కథ మురగాద్రిర్భూరి తేపే తపాంసి
అపి కథమవతీర్ణః శ్రీపతి స్తన్నగాగ్రే
సుచరితపరిపాక స్సోయ ముర్వీప్రజానామ్. ౧౦౨

తా. నాలుగుపాదములతో పుష్కలముగా కలి విజృంభించివదా? శేషాచలము అంతట మహాతపస్సును చేసియున్నదా? శ్రీపతి వెంకటరమణుడు ఆశేషాద్రిశిఖరమున నవతరించెనా? ఏమయినది? ఈసర్వము భూలోకప్రజలపుణ్య పరిపాకముగదా? కలిదోషనివారణార్థమే వెంకటరమణమూర్తియవతారమని భావము.

చక్షుష్మానసి సర్వతశ్శ్రవణవాన్ సర్వాన్తరాత్మాసి చ
క్షుజ్జ్వాలాజ్వలితా నిమాన్నిజజనాన్ కిన్నామ నోద్వీక్షసే
పాపానా మనుభూతి రస్తునరకేష్వాత్యన్తికీ దుర్భరా
ఘోరాద్ఘోరతరా హి శిక్షణవిధి ర్యాజన్మ సుశ్రీవిభో. ౧౦౩

తా. నీకు సంతత నేత్రములు శ్రవణములు గలవు. సర్వమునకు నీ వంతరాత్మవు. నీకు తెలియని దెద్దియునులేదు. ఆకలిచే నటమటించు నీప్రజల నేల దయచూడవు? మాపాపములకు నరకలోకములో కఠిన శిక్షలు ఉండనేయున్నవి. ఈభూలోక జన్మలలోగూడ శిక్షవిధానము దయానముద్రుడవగు నీకు తగునుసుమా, ముందు ఆకలిచిచ్చును చల్లార్చుము. దేశము సుభిక్షము చేయుము.

ఘోరాతిఘోరదురితాహిఫణానమాన
చ్ఛాయాన్తరే సతత ముచ్ఛ్వసతో మమాన్తః
తార్క్ష్యాయతాం భవదుదఞ్చితనామగీతిః
దేవాదిదేవ! సరసీజదళాయతాక్ష! ౧౦౪

తా. అతిఘోరములగు మహాపాపములనే సర్పముల వేయిపడగల నీడలో నిచ్చలు జీవయాత్రనుగడుపు మాకు ఓ దేవ దేవ: పద్మాక్షః నీదివ్య నామస్మరణమే గారుడమహామంత్రమై విలసిల్లుగాక. నీ నామస్మరణచే మాపాపములు పటాపంచలగునుగాక.

సంసారఘోరమకరక్రకచాయమాన
దంష్ట్రాన్తరాళవివరేషు విసర్పిణం మామ్
ఉత్కృత్య చక్రధర నక్ర ముదగ్రమేనం
పాతుం గజేంద్ర మివ సత్వ్వరయాయ తేథాః. ౧౦౫

తా. సంసారమను ఘోరమగు మొసలియొక్క రంపమువంటి కోరలసందులను పొరలుచున్నవాడను. ఓ చక్రధారీః ఈమొసలిని ముక్కముక్కలుగా ఖండించి నాడు గజేంద్రుని కాపాడినవిధమున నన్నుత్వరగా కాపాడుము. సంసారవిచ్ఛేదమును చేయుము.

శ్లో. అద్య స్థిత్వా శ్వోఽగ మిష్యద్భిరేభిః
ప్రాణైరేనం భూరి దండప్రయాణాం
వ్యాజీకృత్య ప్రాక్తనం కర్మశేషం
స్వామిన్! భూయో హింసితుం మాకృథాభూః. ౧౦౬

తా. ఈక్షణమునుండి నేడో రేపో నాప్రాణములు గూడు విడచి పోవును. దానిచే మిక్కిలి పరితపించు నన్ను పురాతన కర్మశేషమని సాకు చెప్పి యేల కోపముచే పలువిధములుగా హింసింప చూచెదవు. అది నీకు తగదు. మరిహింసింపకుము. సర్వకాలములయందు ప్రాణదయయే నాకు చాలును.

అహం మమత్వాభినివిష్టచిత్తాన్
సంసారకూపేషు నిమజ్జతో నః
కేనాపి యోగేన భవత్ప్రపన్నాన్
సముద్ధర శ్రీశ! కటాక్షపాశైః॥ ౧౦౭

తా. నేను నాదియను నహంకార మమకారములచే నలుముకొన్న మనస్సుగలవారము. సంసార మహాకూపములో మునిగిపోవుచున్నవారము. ఏదోభాగ్య విశేషముచే నిన్ను నేడు శరణుపొందినవారము. అట్టి మమ్ము నీకరుణా కటాక్షపాశములచే బైటకితీసి కాపాడుము.

అనాద్యనన్తే సమయప్రవాహే
కణాయమానాయు రుపేత్యభూమా
కింకర్తు మీశాః కిము భోక్తు మీశాః
వినా స్మృతిం తే సుకృతైరలభ్యామ్॥ ౧౦౮

తా. తుది మొదలులేని యీకాల మహాప్రవాహములో మాయాయు ర్దాయము శతసంవత్సరములైనను నొకచిన్న బిందువుకూడకాదు. ఈయల్ప

ములో ఏమహాకార్యములను చేయగలము? ఏభోగములననుభవింపగలము? అట్లుతలంచుట వృథాగర్వము. మా పూర్వపుణ్యముచే ఓదేవా! లభించెనా విన్ను స్మరించుటయే నీయల్పాయుర్దాయము సరిపడపచ్చును. నీస్మరణ కొంచమయినను నది మహాఫలము నిచ్చునుగదా.

ఆపాదశీర్షపలితంకరిణీ జరా సా
మా విస్మృతిం తవ పదాబ్జయుగే విదధ్యాత్
దారార్థపుత్రభవనాదిషు దుర్నివర్త్యో
మోహో విరజ్యతు మమాయ మపారసారః ౧౦౯

తా. ఆపాదమస్తక పర్యంతము వ్యాపించినముదిమి నీపాద పద్మస్మరణను మరపించకుండునుగాక. ఆలిబిడ్డలు, ధనగృహములు మున్నగువానియందు హద్దులేక వ్యాపించి వేధించు నీమోహమున్నా. నశించునుగాక.

త్వత్పాదపంకజపరాగపరంపరాను-
షక్తోర్వరాతలనివాస పవిత్రితానాం
సంపద్యతే జనిమతాం కథమంబుజాక్ష!
ఘోరాతిఘోరదురితాదపి భీతిలేశః. ౧౧౦

తా. నీ పాదపద్మరేణువుల పరంపరాసంబంధముగల యీభూభాగమున నివసించుటచే పవిత్రులమైన మాకు ఘోరాతిఘోరమైన పాపములనుజేసినను లేశమైనను భీతి పరమేశా! లేదుసుమీ. నీవు అవతరించిన భూమియందే మేమును నివసింతుము. ఈమాత్రపు సంబంధమువనే పాపములు మమ్మంటజాలవు.

పోత్ఫుల్లాయతాం త్వయా మే। మానససరసి ప్రశామకల్లోలే
సక్రీడయతే సతతమతి తదిదం హంసేతి గీయసే శ్రుత్యా॥౧౧॥

తా. కోర్కెలను తరంగములచే నిచ్చలుఅల్లకల్లోలమగు నామనస్సు అనుసరస్సున నిత్యము క్రీడింపుము. ఈసరస్సు ఎండదు. తరుగదు. నీవు హంసవు అని వేదము వాకొనును.

విశోషయత్యేష దహత్యభీక్ష్ణం
సంసారదావానల సంభృతోష్మా।
భవత్కటాక్షామృతధారయైనం
పరిశామయార్త్రా వనసత్రదీక్ష!   ॥౧౨॥

తా. సంసారమను కాఱుచిచ్చునుండి వెలువడినమంట నన్ను ఎండింపచేయుచున్నది. మిక్కిలి దహించుచున్నది. నీవు ఆర్తరక్షణయను సత్రయాగమున దీక్షితుడవు. కాన నీ కరుణాకటాక్షసలిలధారలచే నాచిచ్చును చల్లార్పుము.

తద్గవ్యూతిశతద్వయామితమహావారాంనిధిం గోష్పదీ
కుర్వాణేన హనూమతాపి చులుకే నైవాశ్నతావార్నిధిమ్।
మానిప్రాగ్రసరేణ కుంభజనుషా నైవాస్తతః సంసృతి
పారోఽబ్ధిర్నను లంఘితః క్వను విభో! సోఽహం వరాటీలవః.

తా. నూరామడ సముద్రమును గోష్పదముగాచేసి దాటిన హనుమంతుడుగాని, సముద్రమువంతను నాచమనమునుచేసినయగస్త్యమహర్షిగాని యీసంసారసాగరమును నంతసులభముగా దాటజాలక యెన్నియో శ్రమలకులోనయిరి. గ్రుడ్డిగవ్వ తునకను. నేననగానెంత? యీసంద్రమును దాటుటకు. నీకరుణయే దాటింపవలయును.

శ్లో॥ హింసాదూరాం వృత్తి మాధేహి నశ్య
స్ఫీతాం వాచం సత్యసుజ్ఞానశోభనాం
సత్త్వోదారాం చోదయాంతః ప్రవృత్తిం
తం త్వా బద్ధుం ప్రేమదామ్నాను మన్యే॥ ౧౧౪

తా. ఓ స్వామీ! హింసకు వెలియైన నడవడిని నాకిమ్ము. ఈ నా వాక్కును సత్యముచే వెలుగొందునట్లు చేయుము. నాలోని వ్యాపారమునంతను సత్వగుణముచే నుదారమగునట్లు చేయుము.

పిదప ప్రేమపాశములచే నిన్ను బంధించుటకు ననుమతినిమ్ము.

మాణిక్యదీపకలికేవ విరాజమానా
బాహ్యాంతరాంధతమసస్య సహస్రరశ్మిః।
త్వత్పాదపంకరుహసంభృతభవ్యచిన్తా
దేదీప్యతాం మమ హృదన్తరమూలకోణే. ౧౧౫

తా. లోపల వెలపల పర్వినాయజ్ఞాన తమస్సుకు సూర్యుడై నశింపచేయునదియును మాణిక్యదీపకళికవలె ప్రకాశించునట్టి నీపాదపద్మధ్యానము నా హృదయములోని కమూలను సర్వదా వెలుంగునుగాక.

బహిరబహిరుదఞ్చద్ఘోరసంసారతాప
రసనల మనిశంహోత్సప్రవృత్తిభి ర్దహ్యమానం
అహిగిరిశిఖరోద్యన్నీల జీమూతమూర్తే!
కరుణసలిలధారావృష్టిభి ర్మాం సిషించేః. ౧౧౬

తా. ప్రతినిమిషము సహింపరాని యుద్రేకముతో వెలుపలను లోను గూడ నీ సంసారతాపము ననుదహించుచు. శేషాద్రిశిఖరమున నున్న యించిన మోఘమేఘమూర్తీ! నీకరుణారసవర్షధారలచే నాతాపశాంతిని చేయుము.

త్వయ్యస్మదర్థీయదిదంతిలోకీ
స్వర్గాదినర్మాయమహాప్రయాసం।
సంచిన్త్య శశ్వత్ త్రపయోపగూఢా
నాభ్యర్థయామః పున రన్య మర్థమ్. ౧౧౭

తా. మాసుఖసంతోషాదులకై భూమి, నీరు తేజస్సు మున్నగు పంచ మహాభూతములతో మనుష్యలోకమును, స్వర్గాదిలోకములను సృజించి మహాప్రయాసము ననుభవించితివి. ఇవిచాలక యింకను లేనిపోని కోర్కెలను కోరుటకు మాకు సిగ్గగుచున్నది మరివిన్ను నెద్దియు కోరజాలము.

యద్యజ్ఞ! కౌతుక ముదఞ్చతి జీవకోట్యా
కాలం వినోదయితు మాత్మసుఖానుభూతే!
తద్ఘోరసంసృతిమయాయసజాలబంధా
నుత్కృత్య తైర్విహరవా యదినామ భూవా. ౧౧౮

తా. బ్రహ్మానందానుభూతి స్వరూపియగు నోదేవా: మావంటి జీవకోటితో కాలవినోదమును జేయుటకు నీకు వేడుకకలదేని, నామాటను వినుము. మమ్ము ఘోరసంసారమను ఇనుపవలలో బంధించితివి. ముందుగా నావలను తుత్తినియలుగా ఛేదించి పిదప మాతోవినోదింపుము. లేదా మానుము. స్వతంత్రుడవు ఆనందరూపివగు నీకు అస్వతంత్రులము దుఃఖభాగులమగు మాతో కాలవినోదము తగదు.

బ్రహ్మాణ్డోజ్వలభాండనిర్మితికలాకర్మాంతికః పద్మభూః
భూరాదిప్రథమానసర్వజగతా మంత్యేష్టియజ్వా శివః
తావేతౌ తవ సత్కటాక్షకలికానిర్యన్నిరన్ధ్రాశ్రితస్థేమానౌ
మహిమాన మీశ! భవతః కోనామ మీమాంసతి. ౧౧౯

తా. ఓసామీ! లెక్కలేని బ్రహ్మాండభాండముల నిర్మాణకలయందు మహాశిల్పియగు బ్రహ్మయును, భూమ్యాది సర్వలోకములను భస్మచేయు లయకర్తయగు నాపరశివుడున్ను నీకరుణాకటాక్ష వీక్షణములనుండి వ్రవించు మరందధారల చలువచే స్థిరతగలిగియున్నారు. ఓదేవా! అట్టి నీమహిమను ఎవరు చర్చింపగలరు?

ఏకస్మిన్ త్వయి పూజితే జగదలం పూజా మయత్యంజసా
విశ్వాసో జగదీశ్వరే త్వయి పితేత్యాత్యన్తికస్సాప్యద్యది।
స్వామీ సర్వచరాచరస్య జగతో భూయాన మహాభ్యాహృతం
భాగ్యం మానసభావనైవ నబహిర్భావానుబంధి స్థిరమ్.

తా. నిన్ను నొక్కని పూజించితె యీసృష్టినంతా పూజించిన ఫలము చేకూరును. ఈసృష్టియంతా నీవేకదా. నీవేనాకు తండ్రివియని సంపూర్ణ విశ్వాసము నాకు కలిగెనేని యీచరాచర ప్రపంచమునంతకు నేనే హక్కుదారుడను కాగలను. తండ్రియాస్తికి కుమారుడు హక్కుదారుడగుట యొకవింతగాదు. కాన నిన్ను తండ్రిగాభావించి పూజించిననే చాలును. మానసభావనయే స్థిరమైనభాగ్యము. వెలుపలివస్తువులకు సంబంధించినది స్థిరతరము గాదు.

మాఽమా భూజ్జననీకఠోరజఠరే ప్రోల్లుంఠనాదిక్లమః
మామా భూత్తనుభావమట్కవికృతిః తృష్ణార్ఘురీసంప్లవః।
మాభూ త్ప్రాణవితాననిర్గమకథాలబ్ధోదయా వేదనా
యాచే త్వాం శరణం ప్రపద్య భగవన్! దేహి ప్రశాన్తాం
గతిమ్. ౧౨౧

తా. ఓ దేవా! తల్లి కఠినమైనగర్భములో తొమ్మిది మాసములు దొల్లుటచే గలుగు నాయాసముగా నాకు మరి మరి వలదు. కడుపులోనుం

డుట, పుట్టుట, పెరుగుట మార్పులనొందుట క్షీణించుట, నశించుట యను షడ్భావవికారములు మరి వలదు వలదు. తృష్ణా ప్రవాహములో నెల్ల కాలము ఈదులాడుట మరివలదు. ప్రాణప్రయాణ సమయములో గలుగు వేదన మరివలదు. నిన్ను శరణు పొంది యాచించుచున్నాను. ప్రశాంత మైన గతి అనగా ముక్తిని ప్రసాదింపుము.

ఉదఞ్చద్వ్యఞ్చద్భిః క్షమలభువనాణ్డోపరి ముహుః
ర్లుఠద్భిః పాతాళే సపది పతితైః క్షిప్రమహిత ముహుః
మనో మే సంకల్పైః స్థితిధపకలైః క్షుభ్యతితరాం
వినేతా లోకానాం త్వమసి తదిదం భో! వినయ మే. ౧౨౨

తా. నామనోరథములు ఒకప్పుడు బ్రహ్మాండకటాహము పైకప్పున వెలగియాడును. ఆక్షణముననే నిరాశముతో పాతాళమున గోరిగిలబడును. ఇట్లు క్రిందికి మీదికి నూగులాడుననియును వ్యర్థములును శిథిలశిథిలములగు సంకల్పపరంపరచే నామనస్సు సర్వదాక్షోభించును, నీవు సర్వలోకశిక్షకుడవు ఈ నా మనస్సునుగూడ నిట్టిసంకల్పములు లేకుండునట్లు శిక్షింపుము.

ఆదాయవ్యయనత్సరీక్షణపథా ప్రతిస్రోతాయతేః
కర్తవ్యప్రతిబంధకల్పనపథా చాతిప్రసక్తస్య తే।
అర్తాన్నః పరిపాహి మర్ఘ! సమయో నైవేతి మన్యామహే
లక్ష్మీకేళినికేతన! సర్వజగతీసమ్మోహనప్రాభవ! ౧౨౩

తా. ఓ వెంకటరమణా! నిత్యము రాబడిధనముయొక్క ఖర్చులను పరిశీలించుట, మొక్కుబడులు రాబట్టుకొనుటకు ప్రతిబంధము లను గల్పించుట. ఇట్టికార్యములయందు మిక్కిలి చిక్కొనియుండిన నీకు నార్తులమగు మమ్ము గనుగొను సమయము చిక్కదని తలంతుము లక్ష్మీవిలాసములకు క్రీడామందిరమవు సర్వలోకములను మోహింపచేయవలంతివి.

పంచాక్షరీ నామ షడక్షరీ వా
నామప్రపంచః ప్రతిభాసతాం మే।
రూపప్రపంచేఽపి చ భాసతాం మే
పినాకధన్వా యది శార్ఙ్గధన్వా. ౧_౨౮

తా. ఈ ప్రపంచమంతా నామరూపాత్మకము. అందు నామప్రపంచము. అకారాదిక్షకారాంతమగు నేబదియక్షరములలోనే యిమిడియున్నది. వేద శాస్త్రాదులు సర్వప్రపంచభాషలున్నూ ఏబది యక్కరములలోనే యిమిడినవి. అట్టి నామప్రపంచములో నైదువర్ణములుగల శివపంచాక్షరిగాని నారాయణ షడక్షరిగాని నాకుభాసించునుగాక. ఈయైదో యారో వర్ణములదక్క మిగిలిన వర్ణములు నానాలుకదరికి చేరకుండునుగాక. రూపప్రపంచములో మూపాప ములనువేటాడునట్టి పినాకమను ధనస్సునుధరించిన శివరూపముగాని శార్ఙ్గ మును ధరించిన విష్ణురూపముగాని నాకనుపాపలకు ప్రత్యక్షమగుచుండును గాక, మిగిలిన రూపప్రపంచమంతా నాకనుంగవకు దూరమగుగాక. శివపంచాక్షరినో, లేక రామషడక్షరినో జపించవలెను, శివునో లేక విష్ణువునో దర్శింపవలయును, మిగిలిన సర్వప్రపంచము నాకు వెలియైయుండ వలయును.

ఆర్యా. న్యక్కారః కిల జనుష
యేన న చాదర్శి తావకీ మూర్తిః
ఏకాదశేంద్రియాణా
మమృతమయీ దివ్యపారణా సద్యః. ౧_౨౯

తా. ఓ వేంకటనాథా! నీదివ్యమూర్తిని తనజన్మలో నొకసారియైనా సందర్శింపడేని యది వానిజన్మకు నొక్క గొప్పధిక్కారము. నీమూర్తిసంద ర్శనము మనస్సుతోగూడ పదనొకండగు నింద్రియములకు వెంటనే యమృతపు విందుగదా!-

ఆర్యా. ఉత్కృత్యోత్కృత్య ఝుడితి లవశః
సంపాతోద్యద్దురన్తసంకల్పాన్
శమితాధిమస్తమోహం
కురు మామీశ! ప్రసీద సం శాధి. ౧౨౬

తా. తొందరతొందరగా నువయించు నీదుష్టసంకల్పములనుముక్కముక్కలుగా ఖండింపుము. నామనోవ్యధలను రూపుమాపి నామోహము నస్తమింపజేసి నన్ను అనుగ్రహింపుము, శాసింపుము.

ఆర్యా. సంసారమోహావేశః
యాదవముసలాగ్రలేశకలిలేవ
జనయే ద్దురన్తవిపదం
తమిమం నిశ్శేషయార్తసంత్రాణ! ౧౨౭

తా. ఈ సంసారములో మోహము అణుమాత్రమయినా మిగిలియుండినవది యాదవముసలాగ్రమువలె సర్వనాశనమును గలిగించును. కాన నిశ్శేషముగా మోహమును నశింపజేయుము.

శ్లో. ద్యావాపృథివ్యా ను మితే పదాభ్యాం
ద్వాభ్యాం త్వయేతి ప్రథితోఽసి కింస్విత్
ఏకాక్షరేణోమితి తాదృశం త్వాం
మినోమి బాహ్యాన్తరనిర్విశేషమ్. ౧౨౮

తా. రెండుపదములచే పుడమిని వింగిని కొలిచినాడవని వేదములో లోకములో ప్రసిద్ధినొందితివిగదా! అట్టి నిన్ను "ఓం" అను నొక యక్కరముచేతనే నిశ్శేషముగా కొలుచుచున్నాను. నాశక్తి నెఱుంగుము. ఓంకారములో పరమాత్మ పూర్తిగా నిమిడియున్నది. పదము—పాదము = ఒకమాట- యని యర్థములు,

నామగంగామృతైః ప్రాయః
చేతయాపాన తేం స్వామం
కృతవిర్ణేజనం మాం త్వం
న జుగుప్సితు మర్హసి. ౧౨౮

తా. నేను ఎట్టిపాపములనుచేసినను నీ నామ గంగామృతముచే
విప్పలు ప్రాయశ్చిత్తము చేసికొందును. అట్టి నన్ను పాపివని యేహగించు
టకు నీకు హక్కులేదు. "కృతనిర్ణేజనాంశ్చైవ న జుగుప్సేతకర్హిచిత్".
అనిశాస్త్రము పాపములకు ప్రాయశ్చిత్తము చేసికొన్నవారిన్నెవరియెన్నడు
నిందింపకూడదు.

ఛేదం ఛేదం మోహపాశా నశేషాన్
దారాపత్యక్షేత్రవిత్తాదిసక్తాన్।
బంధంబంధం తైః స్వదీయాంఘ్రియుగ్మం
గాయంగాయం త్వాం తరామో భవాబ్ధిమ్. ౧౨౯

తా. భార్యాపుత్రాదులయందున్న మోహపాశములను నిశ్శేషముగా
తుంచి యాపాశములతోనే నీపాదపద్మములనుబంధించి నీనామగాన
మునుచేయుచు నీసంసారసాగరమును తరింతుము. సంసారమందుగల
మోహము నీపై నుండుగాక.

ఇతో మోహపాశ స్తతః కాలపాశః
తదా కృష్యమాణః ప్రపన్నః ప్రయాసం।
యది త్వత్ప్రసాదాత్తమాద్యం న భిన్ద్యామ్
తదా సో ద్వితీయో భవేత్కంఠమాలా. ౧౩౦

తా. ఇవతల సంసారమోహపాశము, అవతలయమపాశము
ఈరెండును ఏకకాలమందే నన్నుపట్టి లాగుచుండగ, నల్లఫికానియాయా

సమును పొందుదును. నీదయచే నీలోపునమోహపాశమును ఛేదింతునేని యమపాశము నాకు కంఠహారమగును. సంసార మోహములేనివాడు యమపాశమును పూలదండగా భావించును. వానికిమరణభీతి యుండదు.

ప్రాసాదే వా నిజజనసుహృద్బాంధువర్గాన్తరే వా
శైయ్యే వా ప్రథితభిషజాం భేష్యసౌఖ్యేషు వాపి।
ప్రాణోత్క్రాన్తిప్రచలితమహావేదనాం కేశినాం శామ్యేత్
త్వత్పాదాబ్జస్మృతిలవసుధాబిన్దుపానాన్య నైనం. ౧౩౧

తా. చక్కనిమేడలో పాన్పుపై పవ్వళించినను. దారపుత్రాదులు బంధుమిత్రాదులు చుట్టుచేరి సేవలు చేయుచున్నను. మహావైద్యులు మంచి యౌషధముల నిచ్చుచున్నను. వెలుపల నెన్నియుపచారములను చేయు చున్నను ప్రాణోత్క్రాన్తి సమయమున జనించు మరణవేదన యణు మాత్రము శాంతింపదు. నీపాదపద్మచింత యను నమృతకణమును త్రావి ననే యావేదన శాంతించును. అంతకంటె వేరు మందులేదు. సాధ నములేదుగదా!

కాష్ఠాన్యేవ పితా చితా చ జననీ వహ్నిః ప్రియోబాంధవః
దేహేఽస్మిన్ బహుజన్మసంభృతమహాదుర్వాసనాకశ్మలే
కారాగారవిముక్తిరద్య మహతా కాలేన సంపద్యతే
స్వామిన్! ధన్యతమోఽస్మి నన్వితి సమో వాకం
ప్రకాశేఽన్తిమమ్. ౧౩౨

తా. కర్రలే నాకుతండ్రి. పేర్చినచితియె నాకుతల్లి, ముట్టించిన యగ్నిదేవుడే ప్రియబంధువు. పెక్కుజన్మలనుండి నన్నలముకొన్న చెడువాసనలచే నీశరీరము కశ్మలమైనది. ఇట్టిశరీరములో చిరకాలమునుండి

కారాగారశిక్ష ననుభవించుచున్నాను. ఇంతకాలమునకు విడుదల అయినది. శరీరము నశించినది. ధన్యుడను. నిన్ను స్మరించితిని. మరి జన్మలేదు. వాచివరినమస్కారమును గైకొనుము.

అధివససి సప్తశైలాన్ వ్యసనాద్రీన్ సప్త చాహామాగాధః
దురతిక్రమః స్వభావః భవతో రక్షేవ పావదీక్షా మే. ౧౩౩

తా. నీవు ఏడుకొండలనధివసింతివి. సప్తవ్యసనములను మహా పర్వతములను నేను అధిగమించితిని. స్వభావము ఏరికిని దాటరానిది. మమ్ము రక్షించుట నీస్వభావము; పాపములనుచేయుట మాస్వభావము.

విలసతి శేషనగాగ్రే, నిభృతం కోప్యేష వారిదాంకూరః
కారుణ్యామృతధారావర్షీ నిత్యోదితేందిరా విద్యుత్. ౧౩౪

తా. కారుణ్యాధారలను నిచ్చలు వర్షించుచు, లక్ష్మియను మెఱపుచే భాసించుచు శేషాద్రిశిఖరమున నొకపిల్లమేఘము సదా ప్రకాశించును.

శేషగిరీంద్రాలవాలప్రాదుర్భూతం మహానీలోత్పలాభాసమ్
భవరోగతాపశాన్త్యై మంగళకందం మహౌషధిం సేవే.

తా. శేషగిరియను పాదులో పుట్టినదియును నల్లకలువవంటి కాంతి కలదియును. మంగళకందమైన యొకయోషధివిశేషమును (శ్రీనివాసమూర్తిని) సంసారరోగశాంతికై సేవించెదను,

ఆర్యా॥ కల్యాణకల్పశాఖీ శేషనగాలవాలసంభృతోద్భూతిః
నిచుళయతు తీర్థధారాం జరయతు సంసారఘోర
సంతాపం. ౧౩౬.

తా. శేషాద్రియను పాదువాఁడమున జన్మించిన మంగళకల్పవృక్షము తృష్ణను ఇంకింపజేయుఁ గాక- మాసంసారతాపము నశింపజేయుఁ గాత!

అధివసతి శేషభూధర మన్తిమపురుషార్థసారసర్వస్వమ్
లావణ్యపుంజపరిధౌ రాజత్ ద్రాకేన్దుమణ్డలాభాస్యమ్. ౧౩౭

తా. కాంతివిశేషమను పరివేషముమధ్యను విరాజిల్లు చున్నపున్నమ చందురునిబోలు మోముగల మోక్షసామ్రాజ్యము శేషాద్రిపై నొప్పు చున్నది.

అగమవనాన్తనన్తత సంచరణాయాససంభృతేనేవ।
అరుణిమపూరేణాఞ్చచ్చరణౌ తవ దేవ! హృదయ
మావృణుతామ్. ౧౩౮

తా. వేదరాశియను మహారణ్యములో నిత్యసంచారముచే కందిపో యినవాయనునట్లు అరుణచ్ఛాయగల నీపాదపద్మములు నామనస్సును సదా ఆవరించి భాసించుగాత.

ఆర్యా॥ న్యక్కారః కిలజనుషః యేన నవాదర్శి తావకీ మూర్తిః
సౌందర్యసారభూమా । నన్తతకల్యాణసంభృతిస్త్వేషా.

తా. సౌందర్యరాశియు, సర్వకల్యాణసీమయునగు నీదివ్యమూర్తిని దర్శింపకుండుట జన్మకు మహాతిరస్కారము వానిపుట్టుక వ్యర్థ.

శ్రుతిస్త్వవిహితసఖ్యా వేకతరౌ దేవ! సుస్థితౌ వాసు
అశ్నన్నమృతఫలం త్వం. విషఫల మహో దదాసి తే
సఖ్యుః. ౧౪౦

తా. ఉపనిషత్తులు నీవు నేను సఖులమనియు నొకవృక్షమునే యా శ్రయించి యున్నామనియును చెప్పును. అట్టితరి నీవు అమృతఫలము ననుభవించుచు నాకు విషఫలము నందిచ్చుట పాడిగాదు. ఈసంసారము మహావిషఫలము.

శ్రు॥ ద్వాసుపర్ణాసయుజా సఖాయా సమానం వృక్షంపరిష స్వజాతే।
తయోరన్యః పిప్పలం స్వాద్వత్త్యనశ్నన్నన్యో అభిచాకశీతి" అవి
ప్రమాణము.

ఆర్యా. జలధరవిద్యుల్లతిడంబర స్త్వై తిండిక స్నై జదివ్యాంసుభాసా।
రాకాహిమాంశుబింబప్రత్యాదేశాత్మనవదనబింబేన
కారుణ్యామృతధారావర్షన్నయనామ్బుజాతేనః గళేన
అరుణార్కబిమ్బజిత్వరికౌస్తుభవిభాప్రజివిఘలవక్షేణ
భక్తార్తిశమనదీక్షానందానితభవ్యకంకణకరేణ
నిగమాన్తవాక్ప్రణాళీనమరసతాత్పర్యనైజతత్వేన
సంసారతాపసన్తతిసర్వాపాయత్తసర్వవిభవేన।
లావణ్యసారసుషుమస్ఫారసుధారాశిమూలికాసీమ్నా.
శేషాద్రిశిఖరధామ్నా భూమ్నా కేనాపి జితమహో
విజితం।

తా. మేఘకాంతిని తిరస్కరించు శరీరఛాయకలదియును, శరత్కాల పూర్ణిమాచంద్రుని తిరస్కరించు మోముగలదియును, కారుణ్యామృతమును వర్షించు కనుగవ గలదియును, అరుణబింబమును తిరస్కరించు కౌస్తుభమాణిక్యముచే ప్రకాశించునదియును, భక్తుల యార్తులను శమింపజేయుట కంకణమును కట్టుకొన్న కరములుగలదియును, వేదాన్త వాక్కులకు సామరస్యమునుకల్పించు నిజతత్వముగలదియును, భక్తుల సంతాపములను జల్లార్చుటకు సంసిద్ధమైన సర్వవిభవములు గలదియును, లావణ్యసాగరమునకు చరమసీమయగునదియును...

ఏకం ను విష్ణిర్బహుధాభిగీతం
తమః పరస్మిన్నధి భాసమానం

శివాత్మకం వా హ్యథ వైష్ణవం వా
మహో మదంతస్తిమిరం భినత్తు. ౧౨౫

ఇ తి శ మ్

శ్రీ వెంకమాంబా వెంకటరామ ప్రథమపుత్రేణ
వాధూలసగోత్రేణ యజుశ్శాఖాధ్యాయినా
శ్రీసామవేదాన్నప్పశాస్త్రికులపతిప్రియశిష్యేణ
వాసా సూర్యనారాయణశాస్త్రిణా విరచితా
శ్రీ ని వా స వి భూ తి స్స మా ప్తా
అనయా విభూత్యా ప్రీణాతు నః కులదైవతమ్.

తా. రజస్తమస్సులకు పరమందు వెలుంగు నొకతేజస్సునే వేదవేత్తలు పెక్కు నామరూపములతో పెక్కువిధములుగా పేర్కొందురు. ఆతేజస్సు శివస్వరూపమయినను, లేక విష్ణుస్వరూపమయినను మారుభేదము లేదు. అట్టితేజస్సు మాలోని యజ్ఞానాంధకారమును తొలగించుగాత.

అదియే మాప్రార్థనసారాంశము.

ఇట్లు శ్రీనివాసవిభూతి సమాప్తమయినది.

ఈ విభూతి శ్రీ వెంకమాంబా వెంకటరామయ్యలకు జ్యేష్ఠపుత్రుడును
వాధూలసగోత్రుడును, యజుశ్శాఖాధ్యాయియును, శ్రీ సామ
వేదం అన్నప్పశాస్త్రిగారికి ప్రియశిష్యుడును నగు
వాసా సూర్యనారాయణశాస్త్రిచే రచింపబడినది.